మనోరంజితమైన సుఖాసనాలను పెంచజల్లు
బైకో ప్రొడక్ట్సు వారి
పరిమళ రోజ్ అగరుబత్తి
మరియు యితర రకముల బత్తీలను వాడి ఆనందింపండి
ప్రతి ఒక్క పరిమళ బత్తీ టిన్నుతో క్యాలెండరు ఉచితము
Mattupalli Samba Murthy
Arundelpet, Guntur-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302159

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 127

కె. వీరోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 6-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు



భారతప్రధాని శ్రీ శాస్త్రి, సమాచార ప్రచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఉగాండా ప్రధాని డాక్టర్ ఎ. మిల్టన్ ఒబోటేకు గడచిన సోమవారం పాలం విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

బొంబాయి మెయిల్‌కు రేణిగుంటవద్ద ప్రమాదం

7 పెట్టెలు పట్టాలు తప్పగా, ఒకటి బోల్తా: 26 మందికి గాయాలు

విజయవాడ-వాడి మీదుగా మద్రాసు-బొంబాయి రైళ్లు మళ్లింపు

మద్రాసు, ఆగస్టు 5

మద్రాసునుంచి గతరాత్రి బయలుదేరిన బొంబాయి మెయిల్ నేటి ఉదయం రేణిగుంటకు కిడిన సెక్షన్‌లో ప్రమాదానికి గురి అయింది. 26 మందికి గాయాలు తగిలాయి అందులో నలుగురికి తీవ్రంగా తగిలాయి

ఇక్కడకు చేరిన సమాచారం ప్రకారం నేటి ఉదయం 4.10 గంటలకు, బొంబాయి మెయిల్ నందలూరు స్టేషనుకు ఆవల ఉన్న నార్నవ స్టేషన్ భకరాపేటవద్ద ఈ ప్రమాదం సంభవించింది.

ఇంజను, దానివెనక ఉన్న ఏడు బోగీలు పట్టాలు తప్పినవి. ఇంజనునైపునుంచి వచ్చు మూడవ బోగీ తలక్రిందులైనది.

తీవ్రంగా గాయాలు తగిలినవారిని గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చారు.

నందలూరునుంచి వైద్య బృందంతో ఒక స్పెషల్ రైలును ప్రమాద స్థలానికి పంపించారు. దక్షిణ రైల్వే ఉన్నతాధికారులు కూడా హుటా హుటీన అక్కడకు వెళ్లారు.

ఈ స్పెషల్‌లో సంబంధిత రైల్వే అధికారులు కూడా ఆటంకం ఏర్పడింది.

నేటి ఉదయం 8.55 గం. లకు మద్రాసు సెంట్రల్‌నుంచి బయలుదేరిన మద్రాసు—బొంబాయి ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంటనుండి గూడూరు, విజయవాడ, సికింద్రాబాద్, వాడీమీదుగా నడుపుతున్నారు.

బొంబాయి — మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో నేటి సాయంకాలం 6.10 గం. లకు మద్రాసు చేరవలసిన ప్రయాణికులను గుంతకల్లువద్ద మీటర్‌గేజ్ రైలుకు తరలించి, ధర్మవరముమీదుగా కాట్పాడి వరకు తీసుకువస్తారు. అక్కడనుంచి స్పెషల్ రైలుమీద మద్రాసు తీసుకువస్తారు. కాట్పాడినుంచి వచ్చే స్పెషల్ రైలు రేపు ఉదయానికి మద్రాసు చేరుతుంది.

ప్రమాద వివరాలను గురించి దక్షిణరైల్వే

(మిగతా 3 వ పేజీలో)

ఆహార విధానం నేడే ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఏప్రిల్ ఫస్ట్ వంట కాలానికి జాతీయ ఆహార విధానంపై రేపు ఇక్కడ సమావేశమవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రులు తుది నిర్ణయం పై గైకొంటారు.

ఈ సమస్య పై ఏర్పాటైన ఉన్నతాధికార సంఘసిఫార్సులను రేపటి సమావేశంలో పరిశీలిస్తారు.

పెద్ద నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను అమలు జరపడం, బ్రుష్టుడున్న బియ్యం , గోధుమ మండలాల కొనుగోలు పరభరమైన సేకరణ విధానం అనేవి ఉన్నత ఆధికార సంఘసిఫార్సులలో ముఖ్యమైనవి.

సుందరయ్య విడుదలకు నందా సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్యను డిటెన్షన్‌నుంచి విడుదలచేసి చికిత్సకై మాస్కోకు వెళ్లడానికి దేశీయాంగమంత్రి శ్రీ నందా కారుణ్యదృష్టితో అంగీకరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ సుందరయ్య వెంట మాస్కోకు ఆయన సతీమణి వెళ్ళడం సంభవం.

రైతులువాడే విద్యుచ్ఛక్తి కనిష్ట పరిమితి పెంపు

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఎ. సి. ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 5:

వ్యవసాయదారులు వాడుకోవలసిన విద్యుచ్ఛక్తి కనీసపు పరిమితిని హెచ్చించాలనే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శాసనసభలో వెల్లడించారు.

ఒకప్పుడు ఈ కనీసపు పరిమితిని తగ్గించాలనే ప్రభుత్వం భావించిందనీ, అయితే విద్యుచ్ఛక్తి వాడకంలో మోసాలు బయటపడటంచేత ఈ పరిమితిని హెచ్చించే విషయం పరిశీలించక తప్పలేదని, శ్రీ టి. వి.ఎస్. చలపతిరావు అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఒక యూనిట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అయ్యే వ్యయం, వ్యవసాయదారులకు, పట్టణాలలోని వాడకందారులకు, కుటీర పరిశ్రమలకు, చిన్నతరహా పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు సరఫరా చేయబడుతున్న విద్యుచ్ఛక్తి యూనిట్ రేట్లను తెలియజేసే ఒక పత్రాన్ని పబ్లిక్‌వర్క్సు శాఖమంత్రి శాసన సభకు సమర్పించారు.

అనుబంధ ప్రశ్నలకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానం చెబుతూ ప్రత్యేక పంపులు ఇవ్వాలనే నిబంధనలు ఉపసంహరించటానికివీలు లేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో లైనులలో నష్టాలు 26 శాతం అని అయన తెలియజేశారు. ఇది బ్రహ్మాండమైన నష్టమనే ప్రతిపక్షాల వాదనను ఆయన తిరస్కరిస్తూ, ఇది కొంతవరకు భారీ నష్టమైతే కావచ్చుగాని, భారతదేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ నష్టం 17 శాతానికి తగ్గలేదని అన్నారు.

మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రం

శ్రీయుతులు పి. రాజగోపాలనాయుడు, ఎ. సర్వేశ్వరరావు, ఎం. పిచ్చయ్య అడిగిన మరో ప్రశ్నకు శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి సమాధానం చెబుతూ మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రంలో పని దాదాపుగా పూర్తయిందనీ, ఏవో చిల్లర పనులు ఇంకా పూర్తి కావలసి ఉన్నాయనీ ఈ కేంద్రంనుండి గరిష్ట ఉత్పాదకశక్తితో విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నదనీ, వివరించారు.

ఈ ప్రాజెక్టు విషయమై ఒరిస్సా ప్రభుత్వానికి చెల్లించవలసిన వడ్డీ విషయాన్ని శ్రీ సుబ్బారెడ్డి వివరిస్తూ 1964—65 సంవత్సరానికి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన వడ్డీ 27,45,753 రూపాయిలని తెలియజేశారు.

మచాంగాన్‌నగర్‌తిల్లాలోనాగాయజాన్‌లో బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా కొరకై మంజూరుకాని దరఖాస్తులు ప్రభుత్వం వద్ద లేవని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. ఇటువంటి దరఖాస్తులపై ఉత్తర్వులు జారీ చేయటములో జాప్యం జరిగినట్లయితే అవి తమ దృష్టికి తెస్తే తాము వెంటనే తీసుకొనేలా మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో రేషనింగ్ అమలుకు కొత్తపంట ధాన్యం సేకరణ

అవాంతర నిల్వలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పం:

శాసనసభలో శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ ఆగస్టు 5

చట్టబద్ధమైన రేషనింగు అమలు జరిపే సందర్భంలో అవాంతర నిల్వలను (బఫర్ స్టాకును) ఏర్పాటు చేయడానికి, రాష్ట్రాన్ని కొత్త పంటలో ధాన్యాన్ని సేకరిస్తామని ఆహారమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో వెల్లడించారు.

రేషనింగును అమలు జరిపాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై జరిగిన గంటసేపు చర్చకు సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు.

ఈ చర్చలో కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు పాల్గొని, రేషనింగ్ అమలుచేసే ముందు ప్రభుత్వం టోకు వ్యాపారాన్ని అరికట్టి, కావలసిన ధాన్యాన్ని సేకరించుకునే అధికారాన్ని పొంది ఉండాలని సూచించారు. బఫర్‌స్టాకులను ఏర్పాటు చేసుకునే ముందు రైతుల అవసరాలకు పోను మిగిలిన ధాన్యాన్ని తీసుకోవాలనికూడా వారు పేర్కొన్నారు.

ఆహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "ధాన్యాన్ని సేకరించడంలో గుత్తాధికారాన్ని ప్రభుత్వం తన చేతులో పెట్టుకొన్నప్పటికీ, సేకరించడం కష్టమవుతోంది. రాష్ట్రంలో దాదాపు 45 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతున్నది. దానిని సేకరించడానికి ఉద్యోగులు, అందుకు కొంత డబ్బు కావలసి ఉంది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నది. మిల్లర్లు, వ్యాపారస్తుల అక్రమ చర్యలను అరికట్టడానికే ఆహార సంస్థను ఏర్పరచడం జరిగింది. ఈ సంస్థను బాగా అభివృద్ధి చేస్తే, ప్రస్తుత పరిస్థితి చాలా మటుకు తొలగుతుంది.

"రేషనింగు అమలు పరిచే ముందు బఫర్ స్టాకులను ఏర్పాటు చేసుకోవాలన్న సూచనలో ఔచిత్యమున్నదనుకున్నాము. అదే జరుగక పోతే ఈ రేషనింగ్ అమలు దుస్సాధ్యం. అందువల్ల ఇందు నిమిత్తం వచ్చే పంట నుంచి ధాన్యాన్ని తీసుకోవాలని అనుకొంటు

(మిగతా 5 వ పేజీలో)

భారత్‌లోని ముస్లిం వర్గ పరిరక్షణ

విదేశాంగమంత్రుల సమావేశం చర్చించనున్నట్లు ప్రకటన

రావల్పిండి, ఆగస్టు 5: ఈ నెల 20 వ తేదీన భారత్— పాక్ విదేశాంగ మంత్రుల సమావేశంలో కశ్మీరు ప్రధానాంశమనీ అయితే భారత్‌లోని ముస్లిం అల్పసంఖ్యాక వర్గం పరిరక్షణ సమస్యను కూడా శ్రీ భుట్టో చర్చించగలరని పాకిస్తాన్ జాతీయశాసనసభ నాయకుడు శ్రీ సోబర్‌ఖాన్ నేడు ప్రకటించారు.

భారత్‌లో ముస్లింల స్థితిగతులపై వచ్చిన వార్తలు తీవ్రమైనవి అందువల్ల ఆ విషయం అలా ప్రకటించారు.

విదేశాంగమంత్రుల సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 5:

ప్రారంభం ధర	29.60
ముగింపు ధర	29.55

గ్రీస్ ప్రధాని నోవాస్ రాజీనామా సమర్పణ

ఏథెన్స్, ఆగస్టు 5: గ్రీస్ ప్రధాని నోవాస్ నేడు తమ రాజీనామాను రాజ కాన్‌స్టాంటైన్‌కు అందజేశారు. పార్లమెంటులో తమపై అవిశ్వాస తీర్మానం ఆమోదింపబడినందున ఆయన అలా చేయవలసి వచ్చింది.

నూతన మంత్రి వర్గం ఏర్పాటు జరిగే వరకు అధికారం బాధ్యతలను నిర్వహించవలసిందని రాజు ఆయనను కోరారు. అన్నివర్గాలకు లంగీకారయోగ్యం కల ప్రభుత్వం ఏర్పాటుకు వివిధ పక్షాల నాయకులతో రాజు చర్చలు జరపగలరని శ్రీ నోవాస్ ప్రకటించారు.

"జిల్లాలను విభజించే ప్రతిపాదన లేదు"

శాసనసభలో రెవిన్యూమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 5

తాలూకాలను పునర్విభజించడానికి, జిల్లాలను పునర్వ్యవస్థీకరించడానికి సంబంధించిన నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదని రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్పష్టం చేశారు.

అయితే అయా జిల్లాలలో ఏయే భాగాలను చేర్చడం సహేతుకమో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మాత్రం అయన చెప్పారు.

సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీయుతులు వి. విశ్వేశ్వరరావు, జి. ఎస్. పట్టాభిరెడ్డిగార్లు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, రాష్ట్రములో జిల్లాల సంఖ్యను హెచ్చించడానికి ఉద్దేశించిన నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదని తెలిపారు.

పెద్దకు అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, రాష్ట్రంలోని జిల్లాలను సహేతుకంగా పునర్వ్యవస్థీకరించే ముందు అర్థిక, తదితర అంశాలను గురించి తీవ్రంగా పరిశీలించవలసి ఉందని అన్నారు.

ఈ జవాబు పెద్దుమంది సభ్యులకు సంతృప్తి కలిగించలేదు. దానితో మరికొన్ని అనుబంధ ప్రశ్నలు వేయడానికి వారు ఉద్యుక్తులైనారు. జిల్లా పరిషత్తుల వ్యవస్థను సహేతుకం చేయడానికి వీలుగా రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాలు ఏర్పాటు కాగలవని ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటన

(మిగతా 6 వ పేజీలో)

రు 27 లక్షల ధాన్యంపట్టివేత

హైదరాబాదు, ఆగస్టు 5: రు 27 లక్షలు విలువచేసే ధాన్యం, బియ్యం అక్రమ నిల్వలను రాష్ట్రంలో పట్టుకొనటం జరిగిందని ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెల్పారు.

ఆహార ధాన్యాల కంట్రోలు ఉల్లంఘనను కట్టుదిట్టంగా అమలు జరిపేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నదని కూడా మంత్రి చెప్పారు.

ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వ చేసినందుకు 101 మందిని అరెస్టు చేయటం జరిగిందనీ, అయితే వారిలో ఎవరికీ డిటెన్షన్‌కో ఉంచలేదనీ శ్రీ బలరామిరెడ్డి శాసన సభలో శ్రీ వి. విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు. అరెస్టు అయిన వారిలో సుమారు 30 మందికి శిక్ష పడిందని కూడా అయన వివరించారు.

అధికార భాషా చట్టం సవరణ బిల్లుపై కేంద్రమంత్రివర్గ చర్చ

పార్లమెంటు రానున్న సమావేశంలో ప్రవేశపెట్టే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అధికార భాషాచట్టం సవరణ బిల్లు, ముసాయిదా తీర్మానంపై కేంద్ర మంత్రిమండలి నేడు రెండు గంటల సేపటికి పైగా చర్చించింది.

బిల్లును ఇంకా తుది మెరుగులు దిద్దవలసి ఉన్నదని అందువేత బిల్లు ముసాయిదా సిద్ధం కాలేదని కేంద్రమంత్రి శ్రీ నందా పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

అధికార ప్రతినిధి ఆ సమావేశానంతరం ప్రకటన చేస్తూ నేటి సమావేశంలో ఈ బిల్లు, తీర్మానం పై తుది నిర్ణయం జరగలేదని అందుచే రాను ఇంకను వించి వాయిదేమో లేదని అన్నారు.

ఆగస్టు 11 వ తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశంలో ఈ బిల్లు ప్రవేశ పెట్టడం జరుగుతుందని భావిస్తున్నారా అని ప్రశ్నించగా, అలాగేనని కుంటున్నారు"అని ఆయన సమాధానమిచ్చారు.

అధికార భాషను పైన్ని సవరించి, సహ అధికార భాషగా ఇంగ్లీషును హిందీలో పాటు కొనసాగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఈ బిల్లుతోపాటు ప్రవేశపెట్టే ఈ తీర్మానంలో బిల్లులో చేసే కొన్ని అంశాలను పొందుపరచాలని ఉద్దేశిస్తున్నారు.

ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఈ

(మిగతా 3 వ పేజీలో)



NVKR'S

విద్యావిషయములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి, M.D.H., Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి: Hind Homoeopathic College, (A. P. M. Sonepat, (P.B.)

గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజి, నెల్లూరు.

సీనియర్ హిందీ పండితుల శిక్షణ పొందగోరు ప్రయివేటు అభ్యర్థులకు (అనగా టీచరుకాని వారికి) స్టయిఫండు నెలకు రు. 40 నుండి రు. 80 కు పెంచబడినది. దరఖాస్తులు తేది 16—8—65 లోగా చేరునట్లు పంపవలెను.

ఎన్. గోపాల్య
ప్రిన్సిపాల్.

చిత్తూరు మునిసిపాలిటి
కౌండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గమునకు చెందిన చిత్తూరు మునిసిపాలిటీయొక్క ఓటర్ల జాబితాలను ప్రింటింగు చేయుటకై సీలువేసిన కౌండర్లు కోరబడుచున్నవి. ఈ కౌండర్లు చిత్తూరు మునిసిపల్ శిక్షకురీగారికి 9—8—65 తేదీన సాయంత్రం 4 గంటలలోగా చేరవలెను.

వై. వి. రమణా రెడ్డి,
శిక్షకురీ & స్పెషల్ ఆఫీసర్
చిత్తూరు మునిసిపాలిటీ, చిత్తూరు.

టి. టి. దేవస్థానముల
ట్రాన్సుపోర్టు డిపార్టుమెంట్
తిరుపతి
కౌండరు నోటీసు

పసలీ 1375 కి 30—6—65 వరకు కావలసియున్న (1) బ్యాటరీలు (2) కాటన్ వేస్ట్ (3) ల్యూబికెంట్లు (4) టైర్లు ట్యూబులు & ఫ్లాప్స్ (5) పెయింట్లు (6) ఉపకరణములు (7) ఇనుపసామగ్రి (8) రీబిల్డింగు టైర్లు, సప్లయిచేయుటకై 18.8.65 తేదీనగాని లేక అంతకుముందుగా గాని ఈ ఆఫీసువకు చేరునట్లుడ్రాపు పెట్టులో సీలువేసిన కౌండర్లు కోరబడుచున్నవి. కౌండరు నిబంధనలు, షరతులు ధరఖాస్తులపై జనరల్ మేనేజరు, టి.టి.డి. ట్రాన్సుపోర్టు తిరుపతి వారిమండి పొందవచ్చును. కౌండర్లమీద "టైర్లు, బ్యాటరీలు, ఉపకరణములు వగైరా" సప్లయికి కౌండరు అని వ్రాసి, పంపుకొనవలెను. కౌండర్లు 19—8—65 తేదీన సా. 4. గం. లకు తెరువబడును.

తిరుపతి, 2—8—65 } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్త్రీల సంక్షేమ శాఖ
శాఖలకు

ఆంధ్రప్రదేశములో స్త్రీల సంక్షేమ శాఖయాజమాన్యమున పనిచేయుటకు స్త్రీల సంక్షేమ అర్హనైజర్ల ఉద్యోగములు (9) తొమ్మిదింటికి తేది 20 సెప్టెంబరు 1965 వరకు స్త్రీలనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ ఉద్యోగములకు నిర్ణయించిన అర్హతలు:

1. విద్యార్హతలు : ఎస్.ఎస్.ఎల్.సి. లేక దానికి సమానమైన పరీక్ష పాసైయుండవలెను. అంతకంటే హెచ్చు విద్యార్హతలుగలిగి సంఘ సేవయందు అనుభవము కలిగియున్న వారికిన్ని లేక తాము చదువుకొనుచున్నప్పుడు హోంసైన్సు సబ్జక్టు చదివియున్న వారికిన్ని లేక స్థానిక సంక్షేమ సంస్థలు ఏర్పరుచుటలోను, వాని విషయమై ఉపన్యాసములిచ్చుటలో పేరు పొందినవారికిన్ని ప్రాధాన్యత చూపబడును.

2. వయస్సు : తేది. 1 జూలై 1965 నాటికి 20 సంవత్సరములు పూర్తియై 35 సంవత్సరములు దాటియుండరాదు.

ఇంటర్వ్యూకుపిలిచినప్పుడు సెలెక్షన్ కమిటీ ఎదుట తమ స్వతంత్రార్థులతో హాజరగుటకు అభ్యర్థినులు తయారుగా ఉండవలెను. కమిటీ వారుచేయు సెలెక్షన్ఆఖరుది. దరఖాస్తులు సాదా కాగితముమీద ఈ క్రింది వివరములు కలిగియుండవలెను.

1. దరఖాస్తు చేయువారి పూర్తిపేరు.
2. తండ్రి పేరు.
3. ప్రస్తుతపు చిరునామా,
4. శాశ్వతపు చిరునామా,
5. పుట్టిన తేదీ, స్థలము.
6. విద్యార్హతలు.
7. గడచిన 5 సం. లో అభ్యర్థిని ఒక యేడాదికంటే ఎక్కువకాలము నివసించియుండిన చిరునామా.
8. ఇదివరకు ఉద్యోగము చేసియున్నచో ఆ ఉద్యోగపు వివరములు.

దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి పంపుకొనవలెను. అట్లు దరఖాస్తు పంపుకనుపై "స్త్రీల సంక్షేమ అర్హనైజరుగా దరఖాస్తు" అని వ్రాసి పంపవలెను. వయస్సు, విద్యమరియు షెడ్యూల్డు కులములు లేక షెడ్యూల్డు తెగలుమరియు తెలంగాణా ప్రాంతీయులైనచో నివాస విషయము, వీనికి సంబంధించిన సర్టిఫికేట్లు కాపీలు మాత్రమే ఆలస్యపరచుచేయుచు దరఖాస్తుకు జతపరచి పంపుకొనవలెను. ఒరిజినల్ సర్టిఫికేట్లు ఇంటర్వ్యూకైనచో హాజరుపరచవలెను. ఇదివరకే ఉద్యోగములోనుండు అభ్యర్థినులు తమ దరఖాస్తులను సక్రమమైన మార్గములో పంపుకొనవలెను.

అభ్యర్థినుల ఎన్నిక మరియు ఉద్యోగ నియామకముల విషయములో ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.

డైరెక్టర్ ఆఫ్ ఉమన్స్ వెల్ ఫేర్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

విద్యాబోధన మెరుగు పరచే అవకాశాలు

కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ గోష్ఠిలో సూచనలు

(స్వకీయ విలేఖరి)

బందరు, ఆగస్టు 3: "విద్య ఏ లంబస్తుతి చెందినప్పటికీ దానివలన సాధించవలసిన పద్ధతి, ఆదర్శం ఒక్కటే. జ్ఞానం, నైపుణ్యత, సత్ప్రవర్తన మూడే విద్యకు ప్రధాన ఆశయాలు. జ్ఞానం గురించి చింతించుటంచే నాటికి, నేటికి దీనికి భేదం లగుపిస్తుంది. పూర్వం పరలోక సౌఖ్యం కొరకు జ్ఞానవిద్యకు ప్రాధాన్యత యిచ్చి వేదములు తత్సంబంధ చదువులకే శ్రద్ధ చూపేవారు. ఈ పద్ధతి 500 సం. రాలకు పూర్వం పాశ్చాత్య దేశాలలో కూడా ఉండేది. ఇటీవల కాలములో ఆ పద్ధతి మారింది. మనచుట్టూ ఉన్న పరిస్థితుల కనుగుణంగా వుండేలాగ్ జ్ఞానం మారింది. ఇదే వాస్తవమని, ప్రహేళికమని, ఆధునికవిద్య అని చలామణి అవుతున్నది" అని ప్రముఖ విద్యావేత్త ఆచార్య మామిడి పూడివెంకటరంగయ్య అన్నారు.

కృష్ణాజిల్లా టీచర్లగిల్డు ఆధ్వర్యంలో మొన్న సాయంత్రం యిక్కడి పురమందిరంలో ఏర్పాటు చేసిన 'సెకండరీ విద్య, దాని లక్ష్యాలు' అనే విషయం పై జరిగిన గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీ వెంకట రంగయ్య యింకా యిలా చెప్పారు:

"మన దేశములో అనాదిగా ఉపాధ్యాయునికి గొప్ప స్థానం ఉన్నా, ఇటీవల అది తగ్గింది. అయితే తిరిగి ప్రభుత్వ అధికారుల్లో వీరిపై గౌరవం కల్గుటం సంతోషం. సెకండరీ విద్యకు ప్రత్యేకంగా ఆశయం, ఆదర్శం ఉన్నదా లేక ఏది విద్యకు ఆదర్శం అనేది ఆలోచించాలి.

"మనకిప్పుడు ప్రకృతిసిద్ధమైన ప్రపంచం, మానవ కల్పిత ప్రపంచం అనేవి రెండు ఉన్నాయి. మనం సంపాదించవలసిన జ్ఞానం గురించి ప్రకృతి సిద్ధమైన జ్ఞానం శాస్త్రీయ గ్రంథాధ్యయనం, రాజకీయ, పరిపాలనవగైరా మానవ కల్పితం, మనవారు మేధాశక్తి ఉపయోగించి కల్పించినవని, అయితే యివే సరైన జ్ఞానం యిచ్చేవి, కల్గించేవిగా ఉపయోగించబడుతున్నది."

దేశంలో దారిద్ర్యం నిర్మూలించటమే మన ఆదర్శం. తదనుగుణంగా మనం పని చేయాలి. అప్పుడే దేశములో పోషణిజం ఏర్పడుతుంది. కల్గిలభేదాలు పోవాలి. ఆలాంటి సమాజం సృష్టించాలి. విద్యాబోధకులు యిది గుర్తించి పని చేయాలి. అదే సరైనజ్ఞానం. జ్ఞానంతోపాటు ఏ విద్యలోనైనా నైపుణ్యం సంపాదించేలాగు చేయాల్సిన అవసరం ఉన్నది. యిది కూడా ప్రధాన ఆశయం. పర్యవసానం సమాజములో ఇది ఎంతో అవసరం. వీటిని గురించి సెకండరీ విద్యాబోధన విషయంలో ఉపాధ్యాయులు పడుచుకోగలరని భావిస్తాను."

"పద్ధతులు వికసించినప్పుడే విద్య ఆదర్శమవుతుంది. ఆదర్శాలు లక్ష్యాలు తెలిసి, తగినవసతులున్నప్పుడు ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా సమావేశమయి మార్గాంన్వేషించి ఆచరించాలి. అలాంటి పట్టుదల, ఉత్సాహం కల్గినప్పుడు ఉన్న వసతులోనే అందుకు కృషి చేయాల్సిందిగా" శ్రీ వెంకటరంగయ్య సలహా యిచ్చారు.

ప్రారంభంలో గిల్డు అధ్యక్షులు శ్రీ తూమాటి కోటేశ్వరరావు, సిటీ టీచర్ల అసోసియేషను తరపున శ్రీ వనత్కుమార శర్మ, శ్రీ వెంకటరంగయ్యను విడివిడిగా సన్మాన పత్రాలు చదివి సమర్పించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మొదలి శివకామయ్య:— "విద్యార్థి దశలో మానవునిలో శక్తులు క్రమంగా వికసిస్తాయి. అందుకు విద్య ఉపకరిస్తుంది. వ్యక్తి వికాసానికి విద్యార్థి దశ అనంతరం ఇతరులకు భంగం లేకుండా, పాటుపడకుండా ఉండేందుకు విద్యార్థి దశలోనే సమాజానికి ఉపయోగపడేలాగు బోధన అవసరం. అదే విద్య లక్ష్యం అందుకు వీలుగా స్పష్టమైన విధానాల. ఏర్పాటు చేసుకోవలసిన అవసరం కూడా ఉన్నది."

గజిటెడ్, స్కూళ్ల యిన్‌స్పెక్టరు శ్రీ పి. వెంకయ్య:— "ప్రభుత్వం ప్రణాళికలు అనేకం తెచ్చినా అవి విద్యార్థి అభివృద్ధి కొరకేనని ఉపాధ్యాయులు గుర్తించటం ప్రధానం. వస్తున్న ప్రణాళికలు విద్యార్థి మానసిక తత్వానికనుగుణంగా ఉపాధ్యాయులు మార్పు చేసుకోవాలి. విద్యార్థి ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలున్నప్పుడే అవి తప్పక విజయం సాధిస్తాయి"

జాతీయ ఆంధ్ర కళాశాల ఆర్థిక శాఖ అధ్యక్షులు శ్రీ ఎ. యస్. అవధాని:— నేటి సెకండరీ విద్యలో వృత్తి విద్య ఒక భాగం అని పేర్కొనబడింది. అయితే ఈ విద్యార్థుల వయస్సును తగిన వృత్తివిద్య ఏది? వయస్సు లేనివారికి దీనివలన నిష్ప్రయోజనమవుతున్నది. ప్రజాస్వామ్య సిద్ధాంతం వృత్తుల్లో ప్రవేశపెడ్తే నైపుణ్యత నాశనమవుతుంది. అర్హతలు గుర్తించుకుండాను, సౌకర్యాలు కల్గించకుండా వృత్తి విద్యవల్ల ఉపయోగం ఉండదు"

శ్రీ కనకొండంవరసింహారావు (కృష్ణా జిల్లా పరిషత్ విద్యాశాఖ ఉప కార్యదర్శి):— "ఉపాధ్యాయుల మనస్తత్వంలో మార్పులు తేలేనప్పుడు ప్రణాళికలు నిరుపయోగం అవుతాయి. సామాన్య ఉపాధ్యాయుల పరిస్థితి గురించి, అతనికి అప్పగించిన పని ఎంత వరకు అరుగుతున్నదో విచారించి సంస్కరించటం అవసరం. నేడు మన విద్యారంగంలో సమర్థులెంతమంది ఉన్నారు? ఎంతవరకు బోధనకు సదుపాయాలున్నాయి? అసలు సదుపాయాలే లేనప్పుడు విద్యార్థుల్లో 'మూర్తీ ప్రకాష్‌శక్తిణ' రావాలంటే ఎలా సాధ్యమవుతుంది.? ఇవి ఎంతవరకు అవసరం? అనేవి ఆలోచించాలి. అసలు పాఠశాలల్లో యస్. సి. సి., ఏ. సి. సి. స్కూలు అని మూడుభాగాలు రద్దుచేసి అవసరమనుకుంటే 'జాతీయదళం' పేరుతో అందరిని కలిసి ఒకే దళంగా ఏర్పాటు చేస్తే సమైక్యతకు అవకాశం ఉంటుంది.

"విద్యావేత్తలు విద్యా ప్రణాళికలు ఆయా పాఠశాలల్లో ఎంతవరకు ఆచరణలో పెట్టేందుకు అవకాశాలుంటాయో వెల్లి పరిశీలించి నిర్ణయించాలేగాని, సూత్ర ప్రాయంగా పేపర్ల పై సూచించటంవలన ఏమీ ప్రయోజనం ఉండదు.

"విద్యాస్థాయి తగ్గిపోతున్న విద్యానిర్వహణను గురించి యోచించినట్లయితే కష్టించి పని చేసే ఉపాధ్యాయునికి స్థానం లేకపోవటం. ఇంక్రిమెంట్లుగాని, రెడ్ ఎంట్రీ యిచ్చి ప్రమోషన్లు యిచ్చే పద్ధతి లేకపోవటమే. ఈ విధమైనవి ఈ రంగంలో ఏర్పాటు చేస్తే వీరిలో నైపుణ్యత పెరిగి ఉపాధ్యాయులకు తమ వృత్తిపై గౌరవం ఉత్సాహం కల్గించుతుంది." అన్నారు.

శ్రీ వనత్కుమారశర్మ వందన సమర్పణ చేశారు.

కృష్ణా జిల్లా టీచర్స్ గిల్డ్ కార్యవర్గ సభ్యులు

బందరు, ఆగస్టు 1: కృష్ణా జిల్లా టీచర్ల గిల్డు అధ్యక్షులు శ్రీ తూమాటి కోటేశ్వరరావు ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

పర్యశ్రీ పి. వి. కృష్ణారావు (కార్యదర్శి కొడాలి), కె. శోభనాద్రి (సహకార్యదర్శి, మోపిదేవి), టి. అప్పారాయశర్మ (గన్నవరం), ఎల్. రాల్‌స్టన్ (జగ్గయ్యపేట), జి. నాగభూషణం, (పేరవల్లి), యల్. ముత్తయ్య, (మైలవరం) డి. విద్యారణ్య శర్మ (చల్లపల్లి), బి. లక్ష్మయ్య (బంటుమిల్లి), వై. టి. రామారావు (నిమ్మకూరు), పి, వి. కృష్ణశాస్త్రి (విజయవాడ) మంగళగిరి శాస్త్రి (తమిళశ), హెచ్. గాతమేశ్వరరావు (కంచికచర్ల), ఎ. పిచ్చిబాబు (ఆకుమూరు) కె. చంద్రశేఖరరావు (పామర్రు) జి. ప్రకాశరావు (కైకలూరు). — (స్వ. వి.)

—o:o—

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 5 : కె. జయప్రకాశ్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	75—85
2. చస్తీ జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66—69.50
4. పసుపు	118—130
5. కందులు	84—94
6. ఎర్రకందులు (చిన్నవి	76—80
7. పెసలు	84—87
8. మినుములు	68—72
9. లంకలు	
10. శనగలు	128—134
11. ఉలవలు	63—64
12. బెల్లము	35—45
13. మిర్చి	160—230
14. చింతపండు	160-230
15. ఉల్లిగడ్డ	16—20.25
16. గోధుమలు	118—125
17. ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	103—108
19. కుసుమలు	85—88
20. నువ్వులు	140—185
21. ఇలాతి పలుకు చిన్నది.	120—125
22. ఇలాతిపలుకు పెద్దది	160—165
23. ఆముదాలు	90—95
24. వత్తి గింజలు	55—58
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125—127
27. చిన్న కంది పప్పు	112—114
28. మినపప్పు	96—97
29. పెసరపప్పు	120—125
30. శనగపప్పు	124—125
31. పిరిశనగపప్పు	
32. అంకపప్పు	
33. ధనియాలు	200—209
34. ఇలాతికాయ	107—112

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 5: నవుద్రాల రామపులుగారి చంద్రయ్య, వెండి బంగారం, వరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు.	294—00
2. వెండి 10 గ్రాములు రు.	3,00

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

సివిల్ ఏరోడ్రామ్, బీగంపేట వద్దనున్న టోకోట్టా గ్రామము, సర్వే నెం. 213 లోని మెయిన్ బిల్డింగు పగులగొట్టి, సామానులు తీసుకొనిపోవుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు ఏవియేషన్ డివిజన్, సి.పి. డబ్ల్యు.డి. నెం. 12; బోడన్‌రోడ్డు, నుంగంబాకం, మద్రాసు—6 వారిచే 12—8—65 తేదీవరకు టెండరులుకోరబడుచున్నవని తేది 3—8—65 విజయవాడ ఆంధ్ర పత్రికయందు ప్రకటింపబడినది. ఇప్పుడు సదరు తేది 18—8—65గా నవరించి చదువుకొనగోరడమైనది. ఇతర వివరములన్నియధాప్రకారము ఉండగలవు.

భారత ప్రధాని శ్రీ శాస్త్రి, యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో అంతర్జాతీయ వ్యవహారాల చర్చలకోసం జులై 29 న బ్రియోనికి వెళ్లుతున్న దృశ్యం

పశ్చిమ గోదావరి జిల్లా ఎగుమతుల కోటా సంపూర్తి

కలెక్టర్ వెల్లడి : రాష్ట్రావసరాలకోసం 9 వేల టన్నులు అక్కుళ్లు బియ్యం నిల్వ

ఏలూరు, ఆగస్టు 4 : "పశ్చిమ గోదావరి జిల్లానుండి ఎగుమతిచేయుటకు నిర్ణయింపబడిన మిగులు బియ్యం 24,000 టన్నులు ఇదివరకెప్పుడో ఎగుమతిచేశాం. ఈ మొత్తములో అత్యధిక భాగం ఈ జిల్లాలో వాడకం చేయబడని బంగారు తీగెలు, నల్లార్లు, గరికెల బియ్యమే, అక్కుళ్ల బియ్యం పంట క్రొత్తగా మార్కెట్టులోకి వచ్చిన తరుణంలో కొంది మొత్తం మాత్రమే చేయబడింది." అని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరావ్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

"ఈ సంవత్సరం కొల్లేటి ప్రాంతంలో ధర హెచ్చు పలుకుతోందని, అధికంగా బంగారు తీగెలు ఇతర సన్న ధాన్యమూ పండించారు. కాని ఈ ధాన్యంనుండి కావలసినంటే 30 వేల టన్నుల ఉప్పుడు బియ్యం సరఫరా చేయగలమని అన్నాము. కాని ప్రభుత్వంలో, కేంద్రప్రభుత్వంవారు అలాకాదని, పచ్చిబియ్యమే కావాలన్నారు. ఇటీవల వారు ఉప్పుడు బియ్యం తీసుకోవడానికి అంగీకరించి 17 వేల టన్నులు కావాలన్నారు. కాని ఇంతలో వర్షాకాలం రావడమువల్ల ఉప్పుడు బియ్యం తయారు కావడములేదు" అన్నారు.

"జిల్లాలోని ప్రభుత్వ గోదాములో 9 వేల టన్నుల అక్కుళ్ల బియ్యం, నిల్వ ఉన్నాయి. ఇది ఈ జిల్లా అవసరాల కొరకే నిర్దేశింపబడింది. ఇంతవరకూ జిల్లా లంతటా అక్కుళ్లుబియ్యం ప్రభుత్వ జోక్యం అక్కర లేకుండానే సరఫరా అవుతున్నాయి. అక్కడక్కడ అప్పుడప్పుడు అక్కుళ్లు బియ్యం కొరత వున్నదన్నదంతా నిజమైన కొరతకాదు. వర్తకులు కావాలని కల్పించిన కొరతే. ఆ వార్త వినగానే, వెంటనే దర్యాప్తు చేయించి పరిస్థితి సరిచేస్తున్నాము. నిజమైన కొరత ఏర్పడితే మావద్ద ఉన్న ధాన్యం విడుదల చేయడముగానీ, ఇంకా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని సేకరించి సరఫరా చేయడంగాని జరుగుతుంది. ఈ జిల్లాలో 14 వేలమంది రైతుల వద్దనుండి వారివద్దనున్న ధాన్యపు నిల్వల జాబితాలు సేకరించాలని కలెక్టరు చెప్పారు.

ఎరువుల కొరత

"ఎరువుల సరఫరా విషయంలో గత మే 31వ తేదీని లక్షమట్లకు విడుదలచేసిన ఎరువులు తప్ప మళ్లా విడుదల చేయలేదు. సరుకు చాలా కొరతగా ఉన్నది. ప్రతివెలా ఎంతోకొంత వస్తున్నది. ఈ కొంది సరుకును, జిల్లాలో ఆయా పంటల అవసరాన్ని బట్టి క్రమంగా విడుదలచేయడానికి నిర్ణయించాము. ఆయా బ్లాకులలోని, విత్తరణాధికార్లకు ఆ బ్లాకులోని చిల్లర ఎరువుల డిపోలకు పంచి, ఆ డిపోలు క్రమంగా ఎరువులు తెప్పించడం, రైతులకు సరఫరాచేయడం మొదలైన పనికి వారిని బాధ్యత వహించేట్లు చూడవలసిందిగాను, ఏదైన పని సరిగా జరగకపోతే వెంటనే ఆ విషయం తెలియపర్చునలసిందిగా, బ్లాకు అధికార్లకు ఉత్తర్వు ఇవ్వబడింది అని ఆయన తెలిపారు.

ప్రస్తుతం, రైతుల కమ్ముబడుచున్న ఎరువులలో ముఖ్యంగా సూపర్ ఫాస్ఫేటు అధికంగా, సుద్ద, మన్ను కల్తీ కల్పబడుతోందనీ, ఏలూరులోని పిండిమరలన్నీ ప్రస్తుతం ఈ కల్తీ కలిపే పదార్థాన్ని మరబట్టడంలో పనిచేస్తున్నాయనీ, ఒక విలేఖరి తెల్పిన దానికి, ఆ విషయమై విచారిస్తామన్నారు.

ఎరువులలో కల్తీలు

పచ్చిమగోదావరిజిల్లాలోనూ, ఇతర ప్రాంతాలలోనూ వ్యవసాయశాఖవారి ప్రచారంవల్ల నైతేనేమి, రైతులు తామే ఉపయోగం గ్రహించడంవల్లనైతేనేమి, వరి పొలాలకు సూపర్ ఫాస్ఫేటు ఎరువు వాడకం విపరీతంగా వృద్ధిపొందింది. గత సంవత్సరం రెండవ పంట తరుణంలో మనరాష్ట్రములో ఉత్పత్తి మన అవసరాలకే చాలనంతగా వాడకం హెచ్చి, ఉన్న సరుకు చీకటి బజారు ధరలకుకూడా విక్రయించబడింది.

ఈ అదను గ్రహించిన వర్తకులు ఈ సంవత్సరం ఈ ఎరువులో పెద్ద పెట్టున కల్తీ కలపడానికి పూనుకున్నారు. ఇందు నిమిత్తం ఈ ప్రాంతంలో దొరికే సుద్ద, మామూలు కాలువ మండ్రుమట్టి ఉపయోగిస్తున్నారు. రెండూ కలిపి పిండిమరలో పడవేస్తే, సూపర్‌ఫాస్ఫేటు రంగుగల పొడరు అంతకన్నా బరువుగలది తయారవుతుంది. గత 7, 8 మాసాలుగా ఏలూరులో ఉన్న పిండిమరలన్నీ ఈ సుద్ద, మన్ను మరపట్టడంతప్ప వేరే పనిలేదు. రోజూ వేల కొలది టన్నుల ఈ కల్తీ పదార్థం సూపర్‌లో కలిపేందుకు రాష్ట్రం అంతా ఎగుమతి చేయబడుతోంది. అసలీ సూపర్ తయారుచేసే పెద్ద కంపెనీ ఇదివరలో, సున్నపురాయి పొడిని ఉపయోగించేవారుట. వారుకూడా చౌక అని, భూమికి ఏ ఉపయోగమూ కలుగజేయని ఆ సుద్ద పొడి ఉపయోగించడం ప్రారంభించడంతో, కల్తీదారుల పని మరింత తేలిక అయింది. ఈ పనిచేయగల పొడరు సూపరు బస్తాలలో బస్తాకు బస్తా కలిపినా ఎవరూ పట్టుకోలేరు. వాసన అదే ఉంటుంది కాబట్టి తెలియని రైతులు కొని ఉపయోగిస్తారు.

ప్రభుత్వంవారు వెంటనే, ఈ విధంగా జరుగుచున్న పట్టపగటి లోపిడి అరికట్టని ఎడల రైతులనవసరంగా నష్టపోవడమే గాక, సూపరుపట్ల అతనికిదివరకు కలిగిన సద్భావం సరించి, దాని ఉపయోగం మానే పరిస్థితి వస్తుంది. ఈ పొడరు, కొన్ని ఎరువుల మిక్సర్లు తయారుచేసే కంపెనీలు కూడా దగుమలచేసుకొంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ ఎరువుల కంపెనీలు తయారుచేసే ఎరువులను అప్పుడప్పుడు శాస్త్రీయంగా పరిశోధిస్తూ పొరబాటుచేసే వారికి తగిన శిక్షలు విధించవలసినూ, ఈ కల్తీ పదార్థం తయారు చేయకుండా పిండిమరలను నిషేధించడమూ చేయాలి. (స్వ.వి.)

ఉలవలపూడిలో ఒక స్త్రీ హత్య

బందరు, ఆగస్టు 4 : ఈ తాలూకాలోని ఉలవలపూడి గ్రామంలో ఇటీవల ఒక స్త్రీని ఎవరో కత్తితో పొడిచి హత్యచేశారు.

ఈ సందర్భంలో పోలీసులు మద్యనిషేధ శాఖకు చెందిన ఒక కానిస్టేబుల్‌ను అనుమానంమీద అరెస్టుచేశారు. హత్య గావించబడిన స్త్రీ అతని భార్య. ఆమెకు ముగ్గురు పిల్లలుకూడా ఉన్నారట.

డి.ఎస్.పి. శ్రీ ఎం. జగన్నాథరావు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వాసుదేవరావు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ కథాగాన కళా పరిషత్తు కార్యవర్గ సమావేశం ఈ నెల 7 వ తేదీ సాయంత్రం తాడేపల్లిగూడెం శివాలయ భవనంలో జరుగుతుందని పరిషత్తు కార్యదర్శి శ్రీ పెడపాటి కృష్ణమూర్తి భాగవతార్ ప్రకటించారు.

* * *

ఆంధ్రప్రదేశ్ వైద్యాధికారుల సంఘ కార్యవర్గ సమావేశం ఈ 8 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ, లయన్స్ క్లబ్‌లోని డాక్టర్ టి. లింగయ్యశర్మ వైద్యశాలలో జరుగుతుంది.

రాష్ట్రవార్తలు

గోదావరి జిల్లాలలో దొంగల ముఠా

ఆరుగురికి కారాగార శిక్ష

తాడేపల్లిగూడెం, ఆగస్టు 3—ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ఒక దొంగల ముఠాలో ఈ క్రింది ఆరుగురికి ఇటీవల కొవ్వూరు అదనపు జిల్లా మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. వెంకటేశ్వర్లు రెండేసిసిక్షలవంతున కారాగారవాస శిక్షను విధించారు. మర్రి కాటయ్య, మర్రి జకరయ్య, పసుపులేటి సుబ్బారాయుడు, మర్రి పాచాలు, మర్రి పోలీసు, పజ్జూరి పోలయ్య వీరిని భారత శిక్షాస్మృతి 401 వ సెక్షన్ క్రింద శిక్షించారు.

వీరిని తాడేపల్లి గూడెం పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రామచంద్రుడు గత జూన్ 8 వ తేదీన అరెస్టు చేశారు. ఈ దొంగలమండి బంగారు నగలు, వెండి వస్తువులు, బట్టలు దాదాపు రు. 6 వేలు విలువగల వాటిని స్వాధీనం చేసికొన్నారు.

పసివేదలకు చెందిన ధర్మవరపు బంగారయ్య అనే దొంగ పది ఇళ్లలో దొంగతనాలు చేసిన నేరానికిగాను శ్రీ వెంకటేశ్వర్లు రెండేళ్ల కఠిన కారాగార వాసశిక్షను విధించారు. ఈ దొంగదద్దమండి వేయి రూపాయలు విలువగల సామానును పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

మానభంగం కేసులో ముద్దాయిల విడుదల

ఒంగోలు, ఆగస్టు 3—మదనూరు గ్రామానికి చెందిన కల్లూరి కృష్ణమ్మ అనే స్త్రీని మానభంగం చేశారని ఆరోపించబడ్డ నేరంలో ముద్దాయిలు బండారు కోటేశ్వరరావు, తదితరులు నిర్దోషులని ఒంగోలు ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ బి. వెంకటరమణ తీర్పు చెప్పారు.

వీరిపై టంగుటూరు స్టేషన్‌హౌస్ ఆఫీసరు అరోపణ పత్రాలను మొదట రెండవ శ్రేణి జుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు దాఖలు చేశారు. ఈ కేసును మేజిస్ట్రేటు సెషన్స్‌కు పంపారు.

ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. సత్యనారాయణ, ముద్దాయిల తరపున శ్రీ కె. పట్టాభిరామయ్య, సింగం కృష్ణమూర్తి, ఆర్. సత్యనారాయణ వాదించారు.

మార్కాపురం తాలూకా కాటకం పరిస్థితి

మార్కాపురం, ఆగస్టు 4 ; కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ ఈ మధ్య యిక్కడికి వచ్చిన సందర్భంగా సమితి అధ్యక్షుడు శ్రీ జంకే రామిరెడ్డి మార్కాపురం తాలూకా కాటకపు పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదని చెప్పారు. ఈ ప్రాంతంలో వర్షాలు లేనందున సాగుచేసికొనే పీలులేకుండా ఉన్నదనీ, తాలూకాలోని ఏ ఒక్క చెరువులో కూడా ఒక్క చుక్కయినా నీరులేదని ఆయన తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తగు సహాయం చేయాలని సమితి అధ్యక్షుడు కోరారు.

ఈ పట్టణంలో ఆహార ధాన్యాల ధరలు బాగా పెరిగాయి. బియ్యం మద్రాసు పడి రు. 1—50 నుంచి 1—62 వరకు అమ్ముతున్నారు.

రాష్ట్ర హోమియోపతి వైద్యుల సంఘం : రాయలసీమ శాఖ

రాయలసీమ విభాగపు ఆంధ్రప్రదేశ్ హోమియోపతి సంఘ కార్యవర్గ సమావేశం ఈ పట్టణంలో జరిగింది.

భారత ప్రభుత్వ హోమియోపతి గ్రామీణ వైద్య తాత్కాలిక సంఘం వారి నివేదికను త్వరలో అమలు జరిపి, 'ఏ.' 'బి' తరగతుల రిజిస్టర్ హోమియో వైద్యులను ఆ అనుపత్రులలో నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానించారు. (స్వ. వి.)

కల్తీ పాల అమ్మకాలకు శిక్షలు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 4 : పాలల్లో 63 శాతం నీరు కలిపినందుకు జలాది వీరప్పకు రు. 200, పాలల్లో 43 శాతం నీరు కలిపినందుకు బాదంపూడి గంగన్నకు రు. 100 కొవ్వూరు అదనపు బిర్లామునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. వెంకటేశ్వర్లు గతనెల 29న శిక్షలు విధించారు. ఈ నేరాలను తాడేపల్లిగూడెం పురపాలకసంఘ ఆహారధాన్యాలకు సంబంధించిన ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వెంక

హనోయి పరతులు సడలించే అవకాశం

బ్రిటిష్ ప్రధాని విల్సన్ వెల్లడి

లండన్, ఆగస్టు 5 : వియత్నాం సంక్షుభితపై శాంతిచర్చలు జరపడానికి వీలుగా అమెరికా దేశపు దక్షిణ వియత్నాం సంపూర్తిగా ఉపసంహరించుకొనిరానే తమ షరతులను కొంతవరకు సరళీకరించడానికి ఉత్తర వియత్నాం సంసిద్ధం కావచ్చునని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నేడు ప్రకటించారు.

కామన్స్‌సభలో ప్రశ్నోత్తరాలకు సమాధానమిస్తూ, హనోయినుంచి తనకు అందిన సమాచారంధృష్ట్యా, ఉత్తర వియత్నాం అట్టి రాతిని జరి సవరించగలదని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ విల్సన్ ప్రకటించారు.

తమపార్టీకే చెందిన తీవ్రవాదులు విమర్శించినప్పటికి, వియత్నాం సమస్యపై అమెరికా విధానానికి సమర్థన మానబోమని శ్రీ విల్సన్ స్పష్టం చేశారు.

దూరప్రాచ్యంలోని కొన్ని దేశాలు జల ప్రయోగంద్వారా విజయాన్ని సాధించగలమని విశ్వసిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

వియత్నాం యుద్ధంలో రణరంగంలోనే తమకు విజయం సాధ్యమనే అభిప్రాయాన్ని, చైనా, ఉత్తర వియత్నాం మార్చుకోగలవనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

20 లక్షల గ్యాలన్‌ల ఇంధన తైలం

వియత్‌కాంగ్‌లచే ధ్వంసం

సైగాంగ్, ఆగస్టు 5: ఒక పెద్ద అమెరికా సైనిక స్థావరానికి చెందిన ఇంధనతైలం పై మీద దాడి చేసి వియత్‌కాంగ్ గెరిల్లాలు, అమెరికన్ విమానాలకు, యితరవాహనాలకు అవి ముఖ్యమైన సమాచారం 20 లక్షల గ్యాలన్‌లమేరకు నాశనం చేశారని తెలుస్తోంది.

చాలా కొద్దిమంది తోడేళ్ళ ఒంటరిగా వచ్చి విధ్వంసకాండ చేశారని, వారి తదనంతరం 12 గంటల సేపు 5 లారీలు తైలంతాలకులలోనే రెండు పెద్దవైన టాంకులు మండుతూ పొగలు క్రమ్ముతూనే వున్నాయని, తెలుస్తోంది.

అర్ధరాత్రి తర్వాత ముమ్మొనదాడిగా 30 మందికన్న ఎక్కువ లేని వియత్‌కాంగ్ గెరిల్లాలు, యీ టాంక్‌లను కాపలాగా ఉన్నవారిని అదుపులోనికి తెచ్చుకున్నారని, తమ్ముళ్ళతోను, ఒకరిద్దరు తుపాకులతోనూ ఎదుర్కొన్నారని యిందులో 2 టాంకులు తప్ప మిగిలిన వాటి తైలం ధ్వంసమైనదని తెలియవచ్చింది.

మొదట తైలమంటి దాడి చేసిన యీ గెరిల్లాలు ఒక బస్తా ముందుగా తమ వెంట తీసుకువచ్చి, చేతి బాంబులతోనూ, తుపాకులతోనూ, ఎదురొచ్చిన వారిని తుపాకులతో ఎదుర్కొన్నారని యిందులో 2 టాంకులు తప్ప మిగిలిన వాటి తైలం ధ్వంసమైనదని తెలియవచ్చింది.

—:o:—

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు

సంయుక్త పరిశీలక సంఘానికి నివేదన

(ఆంధ్రపత్రిక) ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 5: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వ విద్యాలయాల చట్టాల సవరణ బిల్లును, నేడు రాష్ట్ర శాసన మండలిలో సభ్యుల సటనాపంచరం, సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించారు.

సంయుక్త పరిశీలక సంఘంలో 24 మంది సభ్యులు వుంటారు. అందులో శాసన మండలి నుంచి అరుగురు సభ్యులు, మిగతా సభ్యులు శాసనసభనుంచి వుంటారు. శాసన మండలినుంచి ఈ సంఘంలో సర్వశ్రీ ఎం. ఆనందం, ఎస్. మాలకొండారెడ్డి, వి. సర్వ సింగరావు, పి. శ్రీరామమూర్తి, ఎస్. ఎం. విలియమ్సు, శ్రీమతి జబేదాబేగం గారలు వుంటారు.

ప్రస్తుతచట్టంలో ఏకరీతి తీసుకు రావడానికి, వాటిలో కొన్ని ముఖ్యమైన మార్పులు తీసుకురావడానికి ఈ బిల్లులు ఉద్దేశించబడినవి. న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ బిల్లులు ప్రవేశపెట్టారు.

మెయిల్ ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

వాళ్ళు ఇక్కడ జరిపిన ఒక పత్రికా ప్రకటనలో స్వల్పగాయాలకు గురయ్యారు ప్రయాణీకులను లక్ష్యపెట్టకుండా చికిత్సనీ, ప్రయాణం కొనసాగించేందుకు అనుమతించినట్లు పేర్కొన్నారు. ప్రమాదానికి గురయ్యారు రైలులోని ప్రయాణీకులు, కలకత్తా పట్నం ఖాళీరైలులో తరలించారు.

విప్పు బొంబాయినుంచి బయలుదేరిన జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులను ఈ ప్రమాదస్థలం నుంచి వేరేరైళ్లలో పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బెంగుళూరు రైల్వేడివిజన్ అధికారి కమాండర్ ఈ ప్రమాదం గురించి అన్ని 7, 8, 9 తేదీలలో కలకలో దర్యాప్తు జరుపుతారు.

తీవ్రంగా గాయపడినవారిలో : శ్రీ పుట్టిచెర్ల వెంకయ్యయ్య (48) ఈయన కోడిగుడ్లు అమ్మేవారు. శ్రీ కొప్పిశెట్టి (30) ఈయన తమిళనాడులో బట్టల వ్యాపారం చేస్తున్నారు. శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం (50) ఆర్మీ గ్రామఫోన్ కంపెనీలో పనిచేస్తున్నారు. శ్రీ పంచపేశి (40), పెయింటరు, మద్రాసు) పనిచేస్తున్నారు.

న్యాయవాదుల పరిశీలనకు బిల్లులు

మంత్రి నరసింహారావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 5 : లాంఛన ప్రాయమైన సవరణలు చేయడానికి ఉద్దేశించిన బిల్లులు వెంటనే శాసనరూపం ధరించవలసిన బిల్లులు మీదట ఇవి ముఖ్యమైన కొత్త బిల్లులు నిన్నటినీ జంట నగరాలలోని న్యాయవాదుల సంఘానికి, జిల్లా కేంద్రాలలోని న్యాయవాదుల సంఘాలకు పరిశీలన నిమిత్తం పంపటం జరుగుతుందని, న్యాయశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఈ వేళ శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇలాంటి బిల్లులను తాలూకా స్థాయి న్యాయవాదుల సంఘాలకు పంపటం జరగదని కూడా ఆయన వివరించారు.

అఖిలభారత తపాలా శాఖ ఉద్యోగుల సభ

విజయవాడలో సన్నాహాలు

విజయవాడ, ఆగస్టు 5 : నవంబరు మొదటివారంలో యిక్కడ జరగబోయే పోస్టలుశాఖ 3 వ తరగతి ఉద్యోగుల లఖిల భారత మహాసభకు ఆహ్వానసంఘాన్ని యీ రోజు సాయంత్రం పూర్తిచేశారు. ఈ సంఘానికి విజయవాడ పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎర్. ఎ. ఖుద్దూస్ అధ్యక్షులుగాను, శ్రీ పి. రామమూర్తి (సంఘ కార్యదర్శి) కార్యదర్శిగాను, యిదివరకే ఎన్నుకోబడ్డారు. ఈ సాయంత్రం దుర్గాభవన్‌లో ఏర్పాటు చేయబడిన తేనీటివిందు అనంతరసభలో యీ ఆహ్వానసంఘం యితర ఉద్యోగులు, సభ్యులను కోఆప్ట్ చేసుకున్నారు. మూడురోజుల పాటు జరిగే యీ మహాసభకు 5వేల మంది ప్రతినిధులు హాజరవుతుందని అంచనా వేశారు. దేశంలోని అన్నిప్రాంతాలనుండి దాదాపు 10 వేలమంది ప్రతినిధులు రాగలరని డా. కె. ఎల్. రావు ఆహ్వానసంఘానికి ఒక ముఖ్యపోషకులుగా ఉండడానికి అంగీకరించారని, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మండలికూడా అంగీకరించినట్లు త్వరలో సమాధానం ఆశిస్తున్నాం అని శ్రీ ఖుద్దూస్ ప్రకటించారు.

ఈ మహాసభ జరిగేలోపుగా పట్టణ పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాయం, మురుగు పారుదల పారిశుద్ధ్యంకోసం తీసిన గోతులను పూడ్చటం మొదలైనవి చేయవలసిందిగా పురపాలకసంఘంవారికి శ్రీ పట్టిపులను వెంకటసుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

త్వరలో విజయవాడ పోస్టాఫీసును హెడ్ పోస్టాఫీసుస్థాయికి పెంచాలని, అప్పుడది జిల్లాలో మూడవ హెడ్‌పోస్టాఫీసుగా ఉండగలదని, కృష్ణాజిల్లా పోస్టల్ మాజీలింటెండెంటు శ్రీ ఎం. ఎ. వాదీ ప్రకటించారు.

విజయవాడలో అఖిల భారత మహాసభ ఏర్పాటుచేస్తున్నందుకు పోస్టులుశాఖ ఉద్యోగులను శ్రీ పట్టాభి వీరరాఘవయ్య అభినందించారు.

కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి స్వాగతం పలికి వందనం సమర్పిస్తూ విజయవాడ పట్టణం పోస్టలు, టెలిగ్రాఫ్, టెలిఫోను సౌకర్యాలలో చాలా వెనుకబడి ఉందని, అందులు పోస్టులుశాఖ కేంద్రం విజయవాడలోకాక బందరులో ఉండటం ఒక ప్రధాన కారణం అన్నారు.

ఆహ్వానసంఘం ఉపాధ్యక్షులుగా శ్రీయులు డా. టి. వి. ఎస్. చలపతిరావు, న్యాల వెంకటేశ్వరరావు, కాకాని వెంకటరత్నం (ఎం. ఎల్. ఎ.), పి. కోటేశ్వరరావు (జిల్లా పరిషత్ అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, కె. ఎల్. ఎస్. ప్రసాద్, కారుమంచి వెంకటసుబ్బయ్యచౌదరి, టి. ఎస్. రామారావు (ఎం. ఎల్. సి.), పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, కె. గోపాలరావు, కోఆప్ట్ చేసుకోబడ్డారు. శ్రీ టి. సుబ్బారావు కోశాధికారి.

పెరూలో గెరిల్లాలు

లిమా (పెరూ), ఆగస్టు 4 : ఇటీవలి వారాలలో పెరూలోని సెంట్రల్ లాండ్‌లోని గ్రామీణ ప్రాంతాలనుండి గెరిల్లాదళాలు పంపుతున్నట్లు, క్యూబా, చైనాలపై పెరూ ప్రభుత్వం నేడు ఆరోపించింది.

వెనుకబడిన పర్వత ప్రాంతాలలో ఉన్న భారతీయ జనాభాను కమ్యూనిస్టులు తమ ప్రచారంద్వారా విప్లవానికి ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

భాషా చట్టం సవరణ

(1 వ పేజీ తరువాయి)

బిల్లు ఇంకా ముసాయిదా రచన దశలో ఉన్నదని అధికార ప్రతినిధి వివరించారు.

ఈ బిల్లు స్వరూపం గురించి కేంద్ర మంత్రి మండలిలో అభిప్రాయభేదమైనా వచ్చాయా అని ప్రశ్నించగా మంత్రి మండలిలో భేదమేమీ ఉంటే వాటిని సమన్వయపరచడం జరుగుతుంది కాని బయట ప్రకటించడం జరగదని ఆయన అన్నారు.

చక్కెర ఎగుమతులు పెంచేందుకు కృషి

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: చక్కెర ఫ్యాక్టరీ నిర్వాహకుల సంఘ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎగుమతులు పెంపుదలకు ఈ పరిశ్రమ కృషి చేయాలని ఉద్బోధించారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు.

చక్కెర ఎగుమతులు అభివృద్ధి చేసేందుకు ఈ పరిశ్రమ కృషిచేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో అన్నారు.

"1963 వరకు చక్కెర ఎగుమతులలో వచ్చిన నష్టాన్ని పరిశ్రమే భరిస్తూ వచ్చింది. కాని గత రెండు సంవత్సరాలనుండి, ఈ ఎగుమతులలో వచ్చిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఎగుమతులకు పరిశ్రమ అంతగా ప్రోత్సాహం ఇవ్వటంలేదు. దీనికి కారణం దేశంలో చక్కెర కొరత ఏర్పడటమే. ఈ విధానం దూరాలోచనతో అనుసరించినది కాదు. చక్కెర ఎగుమతులలో వచ్చిన నష్టాలను భరించేందుకు పరిశ్రమ ముందుకు రావాలి. ఈ పరిస్థితి నాకు చికాకు కలిగించి చక్కెర ఎగుమతులను సుప్రీరం చేసేందుకు ఒక ఖచ్చితమైన విధానం అనుసరించేందుకు మార్గాలను సూచించవలసినదిగా సేన్ సంఘాన్ని కోరాను. చక్కెర ఎగుమతులలో వచ్చే నష్టాన్ని ప్రభుత్వం, పరిశ్రమ, వినియోగదారులు కలిసి భరించేట్లు ఒక పద్ధతిని సూచించమని సేన్ సంఘాన్ని ప్రత్యేకంగా కోరటం జరిగింది" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బెల్లం, ఖండసారి చక్కెర పరిశ్రమలకు చెరకును ఉపయోగించడం గురించి ఆయన ప్రస్తావించి, ఈ విషయంలో ఎప్పటికప్పుడు చక్కెర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి తమకు తెలుసునని ఆయన అన్నారు. బెల్లం, ఖండసారి పరిశ్రమలపై విషధాలు విధించడంకంటే వీటన్నింటికి అవసరమైన చెరకును ఉత్పత్తిచేయటమే దీనికి పరిష్కార మార్గముగా తమకులనిపిస్తున్నదనిఆయనఅన్నారు.

లోటు దినాలలో సరఫరాలు సరిగా ఉండేటట్లు ఒక పథకాన్ని చక్కెర వివరణ సంఘం రూపొందిస్తున్నది. బ్యాంకుల నుండి అవసరమైన అప్పులు తదితర సౌకర్యాలు లభించగలవని ఉత్తరప్రదేశ్, బీహారులో చక్కెర పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి శ్రీ జయపూరియా తమ ప్రసంగంలో పేర్కొన్న విషయాలను శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించి అర్థికశాఖలో ఈ విషయం సంప్రతింపులు జరిపించగలమని అన్నారు.

చెరకు ఉత్పత్తి పెంచేందుకు చక్కెర పారిశ్రామికవేత్తలు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన చెబుతూ ముప్పయి సంవత్సరాలనుండి చక్కెర పరిశ్రమను నిర్వహిస్తున్న పారిశ్రామికవేత్తలు స్వేతం తమతమ ప్రాంతాలలో చెరకు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వటంలేదని అన్నారు.

ఒక్కొక్క కర్మాగారానికి అవసరమైన చెరకును అయా ప్రాంతాలలోని పారిశ్రామికవేత్తలు స్థానికంగా సహకారంతో ఉత్పత్తి చేసే ప్రయత్నాలు చేయాలి. దీనికై స్థానికులకు పారిశ్రామికవేత్తలు ఆర్థిక సహాయం చేయాలి. ప్రతి కర్మాగారం చుట్టుపట్ల 500 ఎకరాలు చెరకుపంటలు ఏర్పాటు చేయటం లాభదాయకం. అయా రాష్ట్రాలు అనుసరిస్తున్న భూమి విధానానికి అనుగుణముగా ఈ ఏర్పాటు జరగాలి అని మంత్రి వివరించారు.

చక్కెర పరిశ్రమలలో లైసెన్సులు ఇచ్చే విధానం గురించి శ్రీ సుబ్రహ్మణ్యం చెబుతూ, మొదట పంచవర్ష ప్రణాళికలో నిర్మాణంజరిగిన ఉత్పాదకశక్తి 16.7 లక్షల టన్నులనుండి మూడవ ప్రణాళికకాలానికి 35.6 లక్షల టన్నులకు పెంచటం జరిగింది. దీనిని సాధించటం కొరకు 17.1 లక్షల టన్నులు అదనపుఉత్పత్తికై 1961లో మంజూరైన లైసెన్సులు ఇవ్వటం జరిగింది. వీటిలో 70 కొత్త కర్మాగారాలు ఏర్పాటు కాగా వాటిలో 50 సహకారరంగంలో గలవు. 116 కర్మాగారాల విస్తరణకు లైసెన్సులు జారీచేయటం జరిగింది. ఈ లైసెన్సులు జారీచేయటంవలన ఉత్పత్తి 33.8 టన్నులు అయినదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

శాహాబాద్, ఆగస్టు 3 : బిహారులో దుర్గ 144వ సెక్షన్‌ను ఉల్లంఘించినందుకు గాను 59 మంది స్త్రీలతోసహా 140 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

భూమి తనఖా బ్యాంకులకు స్వల్పకాలిక ఋణాలు ఇచ్చే అధికారమివ్వరు : శాసనసభలో చెన్నారెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5 : దీర్ఘకాలిక ఋణాలుతప్ప, మిగిలిన మధ్యతరహా స్వల్పకాలిక ఋణాలు ఇచ్చే అధికారాన్ని సహకార భూమితనఖాకా బ్యాంకు ప్రభుత్వం ఇవ్వడంలేదని రాష్ట్ర ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

తక్కావీ ఋణాలను సహకార భూమి తనఖాబ్యాంకుద్వారా అందజేయాలనుకున్న ప్రభుత్వ ప్రతిపాదనపై శాసనసభలో నేడు అరగంటసేపు జరిగిన చర్చలో ఖరుపక్షాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. చాలామంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు.

చర్చకు సమాధానమిస్తూ, కేవలం ఐదు సంవత్సరాలలో తిరిగియిచ్చే పద్ధతిన రైతులకు, ఆయిల్ ఇంజన్లకు, ఎలెక్ట్రిక్ పంపుసెట్లకు, బావులకు మొదలైనవాటికి ఋణాలు ఇవ్వడానికి మాత్రమే ఈ బ్యాంకుకు అధికారాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని, ఆర్థికమంత్రి చెప్పారు.

మధ్యతరహా స్వల్పకాలిక ఋణాలు ప్రమాణం ఇస్తున్న సహకార సంఘాలనుంచి వాటిని కదుపరేమని మంత్రి స్పష్టం చేశారు.

ఈ బ్యాంకునుంచి రూ. 2 కోట్ల విలువగల డిజెంచర్లను కొనడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందనీ, ఈ రెండు కోట్ల రూపాయలు తిరిగి వారు తక్కావీ ఋణాలక్రింద వినియోగించే ఒప్పందంపైనే ప్రభుత్వం ఇందుకు సిద్ధపడిందని డా. చెన్నారెడ్డి చెప్పారు. ఈ రెండు కోట్లను ఆధారం చేసుకుని వారు రిజర్వ్‌బ్యాంకునుంచి మరొక రెండుకోట్లు సంపాదించుకొనే అవకాశం వున్నదని కూడా వెల్లడిస్తూ, ఈ మొత్తం రూ. 4 కోట్ల రూపాయలు కలిపి తక్కావీ ఋణాలపై ఉపయోగించడానికి సహకార భూమితనఖా బ్యాంకు లంగీకరించిందని ఆయన అన్నారు. అందువల్లనే తక్కావీ ఋణాలను ఈ బ్యాంకుద్వారా యిచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం వచ్చినదని ఆయన వివరించారు.

వ్యవసాయ కార్యక్రమాలకు అప్పులు సంవత్సరానికి 200 కోట్లు కావలసి వుండగా, ఇంతవరకు రూ. 30 కోట్లు మాత్రం సమకూర్చుకోగలిగామనీ, ఈ పరిస్థితులదృష్ట్యా ప్రభుత్వంయొక్క పై నిర్ణయం సమంజసంకాదు అని ఆయన ప్రశ్నించారు.

ఈ సహకారబ్యాంకుద్వారా అప్పులు కావాలంటే కనీసం ఆరుమాసాలైనా దాటిపుట్టూ తిరగవలసి వస్తుందని పలువురు సభ్యులు చెప్పినదానికి మంత్రి సమాధానమిస్తూ, ఇటీవలనే సహకారసంఘాల రిజిస్ట్రార్ ఈ బ్యాంకు అధికారులతో సంప్రదించి, ఈ ఋణాలు ఒక్కమాసం గడువులోనే అందేలా చూడగలమని హామీ యిచ్చారని డా. చెన్నారెడ్డి వెల్లడించారు. ఈ బ్యాంకుకు దీర్ఘకాలిక ఋణాలను యిచ్చే అధికారాన్ని యివ్వడంవల్ల ఋణాలయిచ్చే నిబంధనలలో మాత్రం రైతులకు యిబ్బందిని కలిగించే మార్పులు మాత్రం ఏవీ వుండబోవని మంత్రి విశదం చేశారు.

శ్రీ విశ్వేశ్వరరావు (కమ్యూ) ఆరుమాసాలు తిరిగితేనే ఈ అప్పులు పుట్టడం లేదని వెయ్యిరూపాయం ఋణం కావాలంటే, బీసం రూ. 100 అయినా ఖర్చుపెట్టవలసివస్తోందని, సహకారబ్యాంకుకు ఈ ఋణాలు యివ్వడం కార్యక్రమాన్ని ముడిపెడితే రైతులకు కష్టాలు ఇంకా ఎక్కువపుతాయని అన్నారు.

శ్రీ టి. బాలకృష్ణ (కాం) పేదరైతులను ఉచితంగానే పరికరాలు, ఎద్దులూ సంపాదించుకునే సౌకర్యాలు కల్పించాలని కోరారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) రైతులకు అప్పులు లభించడం సౌకర్యంగా వుండాలంటే సరఫరా సహకార సంఘాల ద్వారానే జాగుంటుం దన్నారు. రైతులకు ఈ అప్పులు ఎట్టి ఆలస్యం లేకుండా అందేట్లు ప్రభుత్వం చూడాలని కోరారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) అప్పులు యివ్వడంలో జాతీయీకరణ లక్షణంగా జరిగినట్లు దన్నారు. సహకారవ్యవస్థలోకాక అధికారాలిస్తే భూమి వున్నవారికే అప్పులు ఇచ్చుటుంటుంది, సహకారాన్నైతే అందరికీ సమానంగా అప్పులు యిస్తారని పిస్తుందనీ అంటూ ఇలాంటి పరిస్థితి కుదుగుకుండా చూడాలని కోరారు.

శ్రీ టి. కె. ఆర్. తమ్మ (ఎస్. టి.) మాట్లాడుతూ, సర్వీసుబ్యాంకు తాలూకా సబ్‌బ్యాంకులకు సంబంధించి, అప్పులు ఎప్పుడు ఎలా ప్రభుత్వం ఇస్తుందో ఇప్పటికీ తెలియదనీ, ఇప్పటికీ ఎలా ఇస్తుందో తెలియదనీ, ప్రభుత్వం రెండు సార్లు ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలే

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ దశమి 1965 సం. ఆగస్టు 6 శుక్రవారం శుక్ర॥ దశమి: తె. 4—28; అనూరాధ: రా. 9—14; వర్జ్యం లె. 3—12 మొదలు 4—54 వరకు.

1965 సం. ఆగస్టు 7 శనివారం శని॥ ఏకాదశి: తె. 5—30; జ్యేష్ఠ: రా. 10—48; వర్జ్యం: లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునిటి
నరాయణుడు పరమ ధర్మవథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ దశమి శుక్రవారం

రైతులకు అప్పులు ఇచ్చే పద్ధతులు

—:o:—

ఇప్పుడు రైతులకు అప్పులు అందజేసేవిషయమై రాష్ట్రంలో అధికారస్థాయిలోనేమి, అధికారస్థాయిలోనేమి అనేకరకాల మాటలు వినవస్తున్నాయి. ప్రస్తుతం సహకార సంఘాల ద్వారా, భూమి తనఖా బ్యాంకుల ద్వారా, ప్రభుత్వం ఇచ్చే తక్కావీ మొదలైన ఋణాల రూపేణా రైతుకు అప్పులు అందజేయబడుతున్నాయి. ఇందులో కొన్ని పంట చేతికి వచ్చినప్పుడు ఇచ్చే ఋణాలు, కొన్ని అధికోత్పత్తి కోసం, ఇతరమైన వ్యవసాయపు అవసరాలకోసం ఇచ్చే ఋణాలు వున్నాయి. వీటికితోడు ఇప్పుడు జాతీయ ఆహార సంస్థవారు ఇంకోరకం ఋణ ప్రదాన పద్ధతిని గూర్చి ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఈ కొత్తరకంఋణ ప్రదాన పద్ధతిని గురించి తెలియవస్తున్న విషయంయొక్క వివరాలు క్లుప్తంగా ఇవి మొదటి పంట తరుణంలో గ్రామ పరపతి సంఘాల ద్వారా ఒక్కొక్క రైతుకు 10 వేల రూపాయల వరకూ అధికోత్పత్తికిగాను యీ సంస్థవారు అప్పు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. ఈ అప్పును డబ్బు ఇచ్చి తీర్చనవసరంలేదు. ధాన్యం ఇచ్చి తీర్చవచ్చు ఇంత వరకు, ఇది ఆచరణ యోగ్యమైనా, కాకపోయినా బాగానే వుంది. ఇక్కడి నుంచి షరతులు విధింపబడుతున్నాయి: (1) నీసం 50 క్వింటాల్సు ధాన్యం ఇవ్వగల రైతులకు మాత్రమే యీ రకం అప్పులు లభ్యం అవుతాయి. (2) ప్రభుత్వం నిర్ణయించినధరకు ధాన్యరూపంగా జాతీయ ఆహారసంస్థకు ఆ రకం రైతు యీ అప్పును చెల్లగట్టాలి. ఇవీ ఇప్పుడు ఆహార సంస్థ రైతాంగానికి కొత్త పద్ధతిని అప్పులు ఇవ్వడానికి సంకల్పించిన పథకం.

ఇది ఆలోచనలేకుండా చేసిన పథకం అనడానికి వీలు కన్పించదు. ఎందుచేతనంటే 'లెవి' మొదలైన పద్ధతులకు దిగకుండా యీ అప్పుల కార్యక్రమాన్ని అనుసరించి కొంత వరకు ధాన్యాన్ని - సేకరణ అనే కష్టపు పేరును తగిలించవలసిన అవసరం లేకుండా— సంపాదించవచ్చు. పైగా ఇచ్చే ధాన్యం అప్పును తీర్చడం క్రిందకు వస్తుంది. కాబట్టి రైతుకుకూడా ఈ పద్ధతి అంత కష్టంగా వుండదని సైతం ఆహార సంస్థవారు అనుకొని వుండవచ్చు. ఇటువంటి కారణాలవల్లనే ఇటువంటి పథకం సృష్టికాగల అవకాశంవుంది.

అయితే ఇక్కడి కనీసం 50 క్వింటాలులు ఇచ్చే రైతును దృష్టిలో పెట్టుకొని ఆలోచన జరుగుతున్నట్లు తెలుస్తున్నందువల్ల యీ రకం అప్పుల ప్రదానంవిషయంలో రైతాంగం మధ్య తారతమ్యాలను ఎంచడమేగాక, ఒక స్థాయి రైతును మాత్రమే యీ ఆహార సంస్థ విశ్వసించదనున్నట్లు భావించవలసి వస్తున్నది. దేశంలో రైతాంగం అంతా సన్నకారు జనం. ఇంటి ఖర్చులు మొదలైనవన్నీ పోను 50 క్వింటాలు అమ్మకంకోసం మిగిలే రైతులు ఎంతమంది వుంటారు? అట్లాకాదు; రైతు పండించిన ధాన్యం అంతా ఆహార సంస్థకే ఇవ్వవచ్చునుగదా అంటే, ఎన్ని ఎకరాల భూమి వుంటే 50 క్వింటాలులు వంట అవుతుంది?

50 క్వింటాలు అంటే దాదాపు మన మామూలు బస్తాల లెక్కలో చెప్పాలంటే ఆరువుట్ల పైచిలుకు ఎకరాకు సగటున రాష్ట్రంలో 8 బస్తాలు రాలుతున్నదనుకున్నా, దాదాపు 6, 7 ఎకరాలన్నా వుంటేనేగాని అంతటి వంటాదక్కుబడికాదు ఇది అయినా ఇతరమైన యీతి బాధలు లేనప్పుడు. ఇప్పుడు రాష్ట్రంలో యీ రకం భూవనతిరల రైతాంగం ఎంత మంది వుంటారు? దేశంలో ఎంతమంది వుంటారు? అందువల్ల యీ రకమైన ఋణప్రదాన పద్ధతి— భూమి సంస్కరణల అనంతరం కాస్తగానో, కూస్తగానో నిగిలిన—మోతుబరి ఆసాములకు తప్ప ఇంకోరకం రైతుకు అటు వస్తుందా? ఈ విషయాలను జాతీయ ఆహార సంస్థవారు ఆలోచనచేసి వుండకపోవచ్చు.

అదేవిధంగా ధర విషయం కూడాను. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఆ రైతు యీ ధాన్యాన్ని ఆహార సంస్థ దగ్గర తీసుకున్న ఋణానికి చెల్లుబడిగా యివ్వాలి. ఆ ధరలు సరిగ్గా, సకాలంలో నిర్ణయిస్తారని ఎక్కడా లేదు. నిర్ణయించిన తర్వాత అవి మారుతున్నాయి. పైగా మార్కెట్టులోకి ధాన్యం ఎక్కి నప్పుడు ధాన్యానికి కృత్రిమమైన ధర అంటూ ఒకటి ఏర్పడుతున్నది. పైగా ఇక్కడి ఆహార సంస్థ "కనీసం" అన్న మాటను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తున్నందువల్ల మోతుబరి ఆసామి ఇష్టమీదనే ఆధారపడటానికి నిశ్చయించుకున్నట్లు అర్థం అవుతున్నది. మోతుబరి ఆసామి గ్రామాలలో ధాన్యం కొని దాచిపెడితాడన్న పెద్ద అనుమానంవల్ల, యీ అప్పుల గాలముతో అతనిని బయటికి లాగవచ్చునన్న ఆలోచన కూడా ఇక్కడి వుండి వుండవచ్చు. నిజంగా ఆ రైతుకే ఇంత ఆలోచనవుంటే, ఆహార సంస్థ షరతులకు లోబడి ముందుకు వస్తాడా?

దేశంలో అధికోత్పత్తి కొనసాగడానికి ఇది ఏమి ఆలోచనో అర్థం కాకుండావుంది. చిన్న రైతాంగం అధికంగా వున్న దేశంలో మోతుబరులకు ఉత్సాహం కల్పించినంత మాత్రంతో పనులు జరుగుతాయా? చిన్న రైతాంగానికి అధిక ప్రోత్సాహం చేకూర్చే పద్ధతి అంటూ కానరానప్పుడు, జాతీయ ఆహార సంస్థ యీ రకం ఆలోచనలను చేయకుండా వూరుకోనడం మంచిది. నిజం చెప్పాలంటే, ఈ సంస్థ ఏర్పడిన దగ్గరనుంచీ, ఆచరణ యోగ్యమైన ఆలోచన ఒక్కటి గూడా అది చేసినట్లు తోచదు. అటువంటి ఆచరణ సాధ్యం కాని ఆలోచనలలో ఈ కొత్త రకం ఋణ ప్రదానపు టాలో కూడా ఒక్కటి.

చతుర్థ ప్రణాళికకు వనరుల సేకరణ:

వ్యవసాయ రంగంపై పన్ను ఫలప్రదం కాదు

ఏ. బి. వి. నరసింహారావు

చతుర్థ ప్రణాళిక రూపు రేఖలను గురించి ప్రస్తావించగానే ఆ ప్రణాళిక పరిణామం ఎంత ఉండాలి అనే విషయంపై విభిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. చైనా దురాక్రమణ జరిగినప్పటి నుంచి అటు రక్షణ పాటవాన్ని, ఇటు ఆర్థికాభివృద్ధిని—ఒకేసారిగా పెంపొందించేందుకు మనం నిశ్చయించుకున్నాం. విజ్ఞానికి ఈ బృహత్తర కార్యక్రమం అభివృద్ధి చెందుతున్న మన దేశానికి పెద్ద బలమే. ఈ రెండు లక్ష్యాలను నిర్విఘ్నంగానూ, జయప్రదంగానూ సాధించడానికి మనం ఈ భారం వహించక తప్పదు.

ఆర్థిక ప్రగతిని సాధించేటందుకు ఇంత వరకూ మనం వేసుకున్న ప్రణాళికలు మన లను మన లక్ష్యాలకు ఎంత చేరువలోకి తీసుకు వెళ్ళాయి? మూడు ప్రణాళికలను పూర్తి చేసుకుని వాస్తవ ప్రణాళిక వేయనడిచే ముందు, మనం ఈ మూడు ప్రణాళికల అనుభవాలను ఒక్కసారి గ్రహించాలి.

1951—61 కాలంలో మనం దేశంలో రెండు పంచవర్ష ప్రణాళికల క్రింద 10,110 కోట్లను వెచ్చించాము. ఈ రెండు ప్రణాళికల మొత్తాని కన్నా కాస్త ఎక్కువగానే,—10,400 కోట్ల మేరకు—తృతీయ ప్రణాళికను రూపొందించుకున్నాం. అంటే 1951—66 మధ్యగల 15 సంవత్సరాల కాలంలో దేశంలో ఆర్థికాభివృద్ధికి గాను మనం 20,510 కోట్లను వెచ్చించినట్లవుతుంది.

నాల్గవ ప్రణాళిక స్వరూపం

నాల్గవ ప్రణాళిక పెట్టుబడి ఈ మొదటి మూడు ప్రణాళికల పెట్టుబడిని మించిపోతుంది. నాల్గవ ప్రణాళికను 18,000 కోట్ల వరకే పరిమితం చేయాలా, లేక 22,000 కోట్ల వరకూ తీసుకు వెళ్ళాలా అనే విషయంపై వాదోపవాదాలు జరిగాయి. ఈ రెండు సంఖ్యల్లో ఏదైనా కూడా మొదటి మూడు ప్రణాళికల మొత్తం పెట్టుబడిని మించిపోతుంది.

జాతీయాభివృద్ధి మండలి వనరుల ఉప సంఘం నాల్గవ ప్రణాళిక 21,500 కోట్లకు ఉండాలని, ఆ మేరకు వనరులను సమకూర్చాలని నిర్ణయించుకుంది. ఈ ప్రణాళిక పెట్టుబడిలో ఏర్పడిన 3,000 కోట్ల లోటును పూడ్చడానికి కేంద్రం, రాష్ట్రాలు సమిష్టిగా అదనపు వనరులను సేకరించాలని ఈ ఉపసంఘం ఇటీవల నిర్ణయించింది. ఈ వనరులను ఎలా సేకరించాలో—ఆ విధానాలు కూడా వెల్లడయినాయి. ఇందులో అదనపు పన్నుల విధింపు కూడా ఉంది.

వ్యవసాయ రంగంపై పన్ను

ఈ విధించ దలుచుకున్న అదనపు పన్నులు వ్యవసాయ రంగంపైన కూడా పడనున్నాయని తెలియ వస్తోంది. వ్యవసాయ రంగంపై ఎంతో పెట్టుబడి పెట్టడం జరుగుతున్నదని, అయితే ఆ రంగం నుంచి రావలసినంతగా ఖజానాకు సొమ్ము రావడం లేదని, కాబట్టి ఏ విధంగానైనా ఆ రంగంపై పన్నులవల్ల మరింత గట్టిగా పిసికితే బోలెడంత సొమ్ము రావచ్చునని ప్రణాళికలను రూపొందించడానికి కూర్చోగానే ప్రతివాడికీ ఒక భావం వారి మనస్సుల్లో కదలాడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి ప్రణాళికా రచయిత కన్ను మొట్ట మొదట (వనరుల సేకరణకు పూనుకుంటే) పడేది ఈ రంగం పైనే.

అయితే వీరి పూనికలో నిజమెంత అనే దానిని పరిశీలించడం అత్యవసరం.

వ్యవసాయ రంగంలో భూమిశిస్తు 1951—52లో 48 కోట్ల నుంచి 1963—64 నాటికి 120.1 కోట్లకు పెరిగింది. గ్రామీణ 'సేవింగ్స్'లో 1960—61లో పన్నులు 17 నుంచి 20 శాతం వరకు ఉన్నాయి. గ్రామీణ వినియోగ దారుల ఖర్చుపై (కన్సూమ్యూమర్స్ ఎక్స్‌పెండిచర్) పరోక్షపు పన్నులు 1953—54, 1958—59 సంవత్సరాల మధ్య 2.9 శాతం నుండి 4.4 శాతం పెరిగాయి.

వ్యవసాయ రంగంలోని ఆదాయంపై పన్ను భూమిశిస్తు, అదనపులు, నీటి పారుదల తీరువలు పలిసి రాష్ట్ర పన్నుల ఆదాయాలలో మొదటి ప్రణాళికలో 32.4 శాతం, రెండవ ప్రణాళికలో 31.5 శాతం, మూడవ ప్రణాళికలో (1961—62 నుంచి 1963—64 వరకూ) 25.5 శాతం వరకూ ఉన్నాయి.

పరోక్షపు పన్నుల భారం

ఒక్క వ్యవసాయం రంగంలోనే పరోక్షపు పన్నుల మొత్తం 182.3 కోట్ల నుండి (1953—54), 455.5 కోట్ల వరకూ (1963—64) పెరిగింది. వ్యవసాయేతర (నాన్—అగ్రికల్చరల్) సెక్టర్‌లో ఈ పెరుగుదల 180 కోట్ల నుండి, 466.7 కోట్ల వరకూ పెరిగింది.

[2వ ప్రణాళిక ఆరంభం నుండే నాన్—అగ్రికల్చరల్ సెక్టర్ వ్యవసాయ రంగం నుంచి కన్న ముందుకు అరుగుతూ వస్తోందని గమనించాలి. పై లంకెలను బట్టి,—వ్యవసాయ రంగం నుంచి, వ్యవసాయేతర రంగంలో సమానంగా (దాదాపు) పన్నుల వల్ల సొమ్ము వస్తోంది— అని స్పష్టమవుతోంది.]

సంవాయులు, మునిసిపల్ కార్పొరేషన్ల ఆదాయం 1950—51, —1963—64 మధ్యలో 28.52 కోట్ల నుంచి 95.76 కోట్ల వరకూ,— 40.49 కోట్ల నుంచి 69.30 కోట్ల వరకూ పెరిగింది.

1956—57, 1963—64 మధ్య కాలంలో విధించిన పన్నులో వ్యవసాయ రంగంపై మోత పన్ను (సరాసరి) నిష్పత్తి 9.5 శాతంగానూ, వ్యవసాయేతర రంగం నిష్పత్తి 15.5 శాతంగానూ ఉంది.

వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా ఈ ప్రణాళిక కాలంలో ఆశించినంతగా పెరగలేదు. 1951—52 నుంచి 1962—63 వరకూ గల 11 సంవత్సరాల కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 52.5 మిలియన్ టన్నుల నుంచి 77.5 మిలియన్ టన్నుల వరకూ మాత్రమే పెరిగింది. అంటే 11 సంవత్సరాలలో 25.3 మిలియన్ టన్నుల మేరకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్న మాట. ఈ ఉత్పత్తి జనాభికి తక్కువే.

—ఇదీ వ్యవసాయ రంగానికి సంబంధించిన పరిస్థితి. వ్యవసాయ రంగం పన్నుల పరిధి నుంచి ఎంత మాత్రం జారిపోలేదని స్పష్టమవుతోంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయ రంగం (భూమిశిస్తు) వల్ల 30 కోట్ల వరకు అదనపు నిధులు వసూలు కాగలవని అంచనా. కాబట్టి నాల్గవ ప్రణాళికకు వనరులను సేకరించేటప్పుడు వ్యవసాయ రంగంపై పన్నులను విధించబోయే ముందు పై విషయాలను ప్రణాళికా రచయితలు కృష్ణంగా మనస్సుకు పట్టించుకోవడం అవసరం.

వనరుల సేకరణ అసాధ్యం కాదు

వ్యవసాయరంగానికన్నా, ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు ఎక్కువ వనరులను మన కూర్చగలవని మనం ఆశించిన పక్షం, ఉదాహరణలు:— మాలక 'టేబు'లో కృత్రిమ కొరత వల్ల రూపాయి విలువ పడిపోతోంది. అందువల్ల దిగుమతులు చాలా చౌకగా కన్పిస్తున్నాయి. ఈ పరిస్థితి ఏర్పడడంతో అవసరమైన దానికన్నా ఎక్కువగా దిగుమతులను చేసుకోవాలన్న తలంపు కలుగుతుంది. ఫలితంగా కష్టించి సేకరించిన వనరులు ఈ రకంగా వృథా అవుతున్నాయి. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లయితే ఎంతో సొమ్ము అదా అవుతుంది.

అలాగే ప్రణాళిక ఖర్చు కాని ఇతర ఖర్చు బాగా పెరిగి పోయింది. ప్రాజెక్టు నిర్వహణలో పురోగతి మెలకువగా ఉంటే దగ్గరదగ్గరగా నూరుకోట్లు అదా అవుతాయి. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో బాగా లాభాలు ఎస్తున్నాయి. ఆ పరిస్థితులలో ఉత్పత్తికయ్యే ఖర్చు పట్ల కూడా శ్రద్ధ వహిస్తే లాభాలు అధికతరం అవుతాయి— అనడంలో సందేహంలేదు.

కాబట్టి వ్యవసాయ రంగంపై ఇంకా పన్నులు వేసేకన్నా వనరుల సేకరణకు పై చెప్పిన ఇతర మార్గాలను అవలంబించడం లాభకరంగానూ, ఆచరణ సాధ్యంగానూ ఉంటుంది. ఇలా చేసినట్లయితే నాల్గవ ప్రణాళిక 22,000 కోట్లుగా ఉన్నా ప్రజలకు చింత ఉండదు.

(2) 1933 లో రెండు నెలలను ముంచివేసిన ప్రాంతంలో నీరు నిలకడగా వుంటోంది. అలల తాకిడివల్ల కదులుతున్న లుగుట "శాండ్‌బ్రూవ్"లో పేరుకుపోతోంది. దానితో తీరాన్ని తాకుతున్న అలలు సెయింట్ అల్బాయ్‌సిస్ వర్క్‌షాప్‌వరుగల ఇసుకను లోనికి తీసుకొనిపోతూ కోతకు కారణమవుతున్నాయి.

(3) ఈశాన్య ఋతుపవనాలు ఎచ్చినప్పుడు అలల గమనం మారడానికి వీలువుంది. అయితే వ్యవధి చాలా తక్కువగా వున్నందువల్లను, — ఆ సమయంలో సముద్రం అల్లకల్లోలంగా వుండగలందువల్లను ఉత్తరంనుంచి ఇసుక కదలిక చాలా తక్కువగా జరుగుతుంది.

విశాఖతీరంలో ప్రస్తుతంవున్న కట్టలపై గత శతాబ్దంలో సర్ ఆర్థర్ కాటన్ నిర్మించారు. వాటిని పబ్లిక్‌వర్క్స్ శాఖవారు 1946 లో పటిష్ఠం చేశారు. అయితే ఇవి తీరంలో ఇసుక కదలికకు అవరోధం కలిగిస్తూండడంచేత, వీటివల్ల మంచికంటే, చెడే ఎక్కువగా జరుగుతున్నది. వీటివల్ల అలలు చెదరిపోయి ఉత్తరవైపున సుడిగుండాలు ఏర్పడుతున్నాయి. దక్షిణవైపున కట్టల దగ్గరగా మాత్రం కొలదిగా ఇసుక పోగవుతున్నది.

(4) సెయింట్ అలోసియస్ వర్క్‌షాపులకు అభిముఖంగా ప్రతిఏడాది జనవరి నుంచి మే వరకు అయిదు లక్షల టన్నుల ఇసుకను తీరంలో పోస్తున్నామని రేవు అధికారులు చెప్పారు. ప్రతిఏడాది ఇంత ఇసుకను తీరంలో నిల్వచేస్తుంటే కోత అంత అధికంగా ఎందుకు జరుగుతున్నదో అర్థం కావడంలేదు. ప్రవేశపు కాలువవద్ద కట్టలువున్న స్థితి దృష్ట్యాను, తీరప్రాంతంలో కట్టలువున్న స్థితిదృష్ట్యాను ప్రాగుచేయబడిన ఇసుక కూడా తీరప్రాంతంలో కదిలే బదులు సముద్రంలోనికి కొట్టుకొనిపోతున్నదని భావించవలసి వస్తున్నది.

(5) డ్రెడ్జర్లద్వారా త్రవ్విన ఇసుకతో పదిలక్షల టన్నుల ఇసుకను స్కాండల్ పాయింట్‌వద్ద సముద్రంలో 20 అడుగుల లోతువున్నచోట పోస్తున్నప్పటికి, అలలవల్ల ఆ యిసుక తీరానికి కొట్టుకొనిరాకపోవడంవల్ల ఎలాంటి ప్రయోజనం కలగడంలేదు. లైట్ హౌస్‌దగ్గర తీరానికి దీనివల్ల ఏదైనా ఉపయోగం వుండవచ్చును.

(6) ఇసుకగట్టును పెంచడంద్వారాను, డాల్ఫిన్‌నోస్‌దగ్గర ఒక కట్టను నిర్మించడంద్వారాను ప్రస్తుతంవున్న ఇసుకకట్ట మరింత సమర్థవంతంగా ఉపయోగపడేటట్లు చేయడానికి వీలు వుంది.

మే, డిసెంబర్‌ల మధ్య సముద్రానికి పోటు తగలడంవల్ల ప్రవేశపు కాలువలో నుంచి, ఇసుక కట్టనుంచి ఇసుకను తరలించడానికి వీలుకావడంలేదని రేవు అధికారులు అంటున్నారు. అందుచేత ఇసుకకట్టనుంచి తీరం మీదకు 12 అంగుళాల వ్యాసం కల్గిన ఒక గొట్టాన్బిగించి మొత్తం తీరంపొడవునా ఇసుక కలిసినీరు పారేటట్లు చేయడంవల్ల కోతను అరికట్టవచ్చును. ఇందుకు రేవు అధికారుల మధ్య, మునిసిపల్ అధికారుల మధ్య సమన్వయం అవసరం.

(7) సమన్వితం జరిగేలోపుగా తీరం పొడవునా కోతను నిరోధించడానికి సముద్రపు గోడ పొడవునా బండరాళ్ళుపేసి, సముద్రం వేపున రివెట్ చేయడం అవసరమని డాక్టర్ వాట్స్ సూచించారు.



విశాఖవద్ద సముద్రపు కోత నివారణ మార్గం

—డాక్టర్ వాట్స్ నివేదిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 3: విశాఖపట్నంలో ఐపిర్ వర్క్‌షాప్ దగ్గరనుంచి, సెయింట్ అలోసిస్ వర్క్‌షాప్‌వరకు గల సముద్రతీరం కోతను నివారించడానికి అమెరికన్ నిపుణుడు డాక్టర్ జి. ఎం. వాట్స్ చేసిన సూచనల వివరాలు ప్రస్తుతం ఇక్కడ అభ్యమైనాయి.

అందరికీ అందోళన కల్గిస్తున్న ఈ కోతను నిరోధించకపోయినట్లయితే మునిసిపల్ కార్యాలయం, టవున్‌హాల్, తాలూకా కార్యాలయం మొదలగువాటి భవనాలకు, సోల్జర్ పేట మొదలైన ప్రాంతాలకు సముద్రపు కోత ప్రమాదం సంభవించే అవకాశం వుంది.

విశాఖపట్నంలో సముద్రపు కోతను పరిశీలించి, దాని నివారణకు తగుమార్గాలను సూచించే నిమిత్తం కేంద్ర జలవిద్యుత్‌శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వనువున డాక్టర్ వాట్స్ ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ వాట్స్ కేంద్రప్రభుత్వానికి సమర్పించిన ఒక వివేదికలో ఈ క్రింది విషయాలు వున్నట్లు తెలిసింది.

1923 లో హార్బర్‌వద్ద నిర్మించిన తర్వాత ఏ ఏటి కాయేడు హార్బర్‌లోని భాగంలో ఇసుక మేట వేస్తున్నట్లు కనుగొనబడింది. ఈ విషయాన్ని వర్గీయ విశ్వేశ్వరయ్యకు నివేదించి ఆయన సూచనపై డాల్ఫిన్‌నోస్ పరిసరాలలో 1933 లో రెండు పాలవాకలను ముంచివేశారు. దీనివల్ల హార్బర్‌ప్రాంతంలో ఇసుక మేటవేయడం కొంతవరకు తగ్గినప్పటికి నౌకలు హార్బర్‌లోనికి ప్రవేశించే కాలువకు, కోస్టల్‌బ్యాటరీ ప్రాంతానికి మధ్యవున్న సముద్రపుకోత సంభవిస్తున్నదని కనుగొనబడింది. ప్రతిసంవత్సరం ఈ కోత తీవ్రంగా జరుగుతోంది. సముద్రపు అలలు బీచ్‌రోడ్డుగోడను కొట్టుకొని ఆ గోడకు విపరీతమైన నష్టం కలుగజేయడంతో ఆ ప్రాంతమంతా కోతకు గురియయ్యే ప్రమాదం ఏర్పడింది. 1946 లో 2.6 లక్షల రూపాయల వ్యయంతో గోడను మరమ్మత్తు చేశారు.

అయినా కోతప్రమాదం ఇంకా తొలగిపోయేవరకి 1946 లో ఆ సమస్యను నీటి పారుదల ఛీఫ్‌ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్‌కు వివేదించారు.

శ్రీ వెంకటకృష్ణ అయ్యర్ తీరప్రాంతాన్ని అంతటిని పరిశీలించి, హార్బర్‌లోనికి ప్రవేశించేచోటు నుంచి స్కాండల్‌పాయింట్ వరకు తీరానికి 200 — 400 అడుగుల దూరంలో సముద్రంలో రాతిపొర వున్నదని తెలిపారు. 40 లక్షల రూపాయల ఖర్చుతో రాతిపొర పాడవున ఒక గోడనుకట్టి, హార్బర్‌లో త్రవ్వేమట్టిని, ఇసుకను ఆ గోడను తీరానికి మధ్య పోసినట్లయితే, ఇదివరలా ఆ మట్టి కొట్టుకొనిపోకుండావుండి, కోతను నివారించగలదని ఆయన సూచించారు.

ఈ సముద్రపుకోత వ్యవహారాన్ని ఒక విదేశీ నిపుణునిచేత పరిశీలింపజేయాలని కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇటీవల కేంద్రప్రభుత్వాన్ని కోరారు. దానిపై కేంద్ర ప్రభుత్వం డాక్టర్ వాట్స్‌ను పంపింది.

డాక్టర్ వాట్స్ సమస్యను కూలంకషంగా పరిశీలించి ఈ క్రింది అభిప్రాయాలను వెలిబుచ్చారు:

(1) నైరుతి ఋతుపవనాలవల్ల సముద్రపు అలలు దక్షిణంనుంచి తీరాన్ని తాకుతూ తీరంలోని ఇసుకమేటలను ఉత్తరంవేపు కదిలిస్తున్నాయి. సాలుకు పదిలక్షల టన్నుల యిసుక ఇలా ఉత్తరంవేపు కదులుతున్నదని రేవు అధికారులు అంచనా వేశారు.

(2) 1933 లో రెండు నౌకలను ముంచివేసిన ప్రాంతంలో నీరు నిలకడగా వుంటోంది. అలల తాకిడివల్ల కదులుతున్న లుగుట "శాండ్‌బ్రూవ్"లో పేరుకుపోతోంది. దానితో తీరాన్ని తాకుతున్న అలలు సెయింట్ అల్బాయ్‌సిస్ వర్క్‌షాప్‌వరుగల ఇసుకను లోనికి తీసుకొనిపోతూ కోతకు కారణమవుతున్నాయి.

(3) ఈశాన్య ఋతుపవనాలు ఎచ్చినప్పుడు అలల గమనం మారడానికి వీలువుంది. అయితే వ్యవధి చాలా తక్కువగా వున్నందువల్లను, — ఆ సమయంలో సముద్రం అల్లకల్లోలంగా వుండగలందువల్లను ఉత్తరంనుంచి ఇసుక కదలిక చాలా తక్కువగా జరుగుతుంది.

(4) సెయింట్ అలోసియస్ వర్క్‌షాపులకు అభిముఖంగా ప్రతిఏడాది జనవరి నుంచి మే వరకు అయిదు లక్షల టన్నుల ఇసుకను తీరంలో పోస్తున్నామని రేవు అధికారులు చెప్పారు. ప్రతిఏడాది ఇంత ఇసుకను తీరంలో నిల్వచేస్తుంటే కోత అంత అధికంగా ఎందుకు జరుగుతున్నదో అర్థం కావడంలేదు. ప్రవేశపు కాలువవద్ద కట్టలువున్న స్థితి దృష్ట్యాను, తీరప్రాంతంలో కట్టలువున్న స్థితిదృష్ట్యాను ప్రాగుచేయబడిన ఇసుక కూడా తీరప్రాంతంలో కదిలే బదులు సముద్రంలోనికి కొట్టుకొనిపోతున్నదని భావించవలసి వస్తున్నది.

(5) డ్రెడ్జర్లద్వారా త్రవ్విన ఇసుకతో పదిలక్షల టన్నుల ఇసుకను స్కాండల్ పాయింట్‌వద్ద సముద్రంలో 20 అడుగుల లోతువున్నచోట పోస్తున్నప్పటికి, అలలవల్ల ఆ యిసుక తీరానికి కొట్టుకొనిరాకపోవడంవల్ల ఎలాంటి ప్రయోజనం కలగడంలేదు. లైట్ హౌస్‌దగ్గర తీరానికి దీనివల్ల ఏదైనా ఉపయోగం వుండవచ్చును.

(6) ఇసుకగట్టును పెంచడంద్వారాను, డాల్ఫిన్‌నోస్‌దగ్గర ఒక కట్టను నిర్మించడంద్వారాను ప్రస్తుతంవున్న ఇసుకకట్ట మరింత సమర్థవంతంగా ఉపయోగపడేటట్లు చేయడానికి వీలు వుంది.

మే, డిసెంబర్‌ల మధ్య సముద్రానికి పోటు తగలడంవల్ల ప్రవేశపు కాలువలో నుంచి, ఇసుక కట్టనుంచి ఇసుకను తరలించడానికి వీలుకావడంలేదని రేవు అధికారులు అంటున్నారు. అందుచేత ఇసుకకట్టనుంచి తీరం మీదకు 12 అంగుళాల వ్యాసం కల్గిన ఒక గొట్టాన్బిగించి మొత్తం తీరంపొడవునా ఇసుక కలిసినీరు పారేటట్లు చేయడంవల్ల కోతను అరికట్టవచ్చును. ఇందుకు రేవు అధికారుల మధ్య, మునిసిపల్ అధికారుల మధ్య సమన్వయం అవసరం.

(7) సమన్వితం జరిగేలోపుగా తీరం పొడవునా కోతను నిరోధించడానికి సముద్రపు గోడ పొడవునా బండరాళ్ళుపేసి, సముద్రం వేపున రివెట్ చేయడం అవసరమని డాక్టర్ వాట్స్ సూచించారు.

రోదసీ-పరిశోధనలు

అమెరికా, భారతల సంయుక్త కార్యక్రమం

వాషింగ్టన్, ఆగస్టు 5: అమెరికాకు చెందిన జాతీయ రోదసీ పరిశోధన సంస్థ (నాసా) భారత జాతీయ రోదసీ పరిశోధన సంఘం కలసి భారత్‌లో భూమధ్యరేఖకు సమీప ప్రాంతంనుంచి రోదసీ పరిశోధనా కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహిస్తాయని 'నాసా' సంస్థ ప్రకటించింది.

తిరువేంద్రంకు సమీపంలోని తుంబా రాకెట్ కేంద్రంనుంచి ఈ ప్రయోగాలు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమం క్రింద మొత్తం 12 ప్రయోగాలు జరుగుతాయి. ఈ ఒప్పందం క్రింద అణుశక్తి సంస్థ "పిలోట్" అను పిబ్బందిని పంపుతుంది.

'నాసా' సంస్థ సౌండింగ్ రాకెట్లను, రెమెరాను పంపుతుంది.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: ఆగస్టు 6 శుక్రవారం సాయంత్రం గం. 5.59 వరకు మంచిది. తరువాత నక్షత్రం మంచిది కాదు. 7 శనివారం— తిథి మంచిది. రాత్రి గం. 8.32 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: ఆగస్టు 6 శుక్రవారం— తిథి మంచిది— సాయంత్రం గం. 5.59 వరకుమంచిది. (రాక్షసయోగంమంచిది కాదు) తరువాత సామాన్యం (పరయోగం మంచిది కాదు.) 7 శనివారం— తిథి మంచిది. రాత్రి గం. 8.32 వరకు నక్షత్రం సామాన్యం (మనంయోగం మంచిది కాదు.) తరువాత మంచిది (గదాయోగం మంచిది కాదు.) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

6.8.1965 శుక్రవారం

శక సం 1887 శ్రావణ మాసం 15

మేషం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం కలదు. సహనముతో కూడిన వ్యవహారాల్లో విజయం వస్తుంది. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాట్లువల్ల కూడా మీరు ఇబ్బందిని పొందుతారు. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

పూర్తిగా నెరవేరేటట్లు యే వ్యవహారాన్ని నమ్మడానికి అవకాశం లేదు. కాబట్టి వృత్తి వ్యాపారాల్లో భారీ వ్యవహారాలను వాయిదా వేయడం మంచిది. వృత్తిలో మీకు సుముఖంగా ఉపయోగించుగల సంభాషణలను జరుపుతారు. వృత్తికార్తిక నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా మరికొన్ని వ్యవహారాల్లో వ్యయ ప్రయాసలకు గురికావడం వలన యీ దినం అంత సంతృప్తికరంగా ఉండదు. వృత్తిలో కొంతమంది వ్యక్తుల మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఆర్ద్రానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కర్క

ష్టంలో రేషనింగ్ గులకు ఏర్పాట్లు

(3 వ పేజీ తరువాయి)

...వని విల్వ చేయకొనేందుకు, నేరు... ప్రయత్నాలు జరుగ గలవు.'' ...ం నాణ్యత విషయం ప్రస్తావించి, ...తాలనుంచి వచ్చే ధాన్యంలో కొద్ది ...ంటే ఆయా అధికారులపై చర్య ...ం జరుగుతోందని మంత్రి అన్నారు. ...పైన ఏ మిల్లునుంచి వచ్చేది ...ని కూడా తత్కార్యం చేశామని ...ప్పారు. బియ్యంలో రెండు శాతం ...సే విషయంలో కేంద్రమే ఇది ...న్ని అదేశాలు యిచ్చినదనీ, అయితే ...శాతం కూడా వుండరాదని రాష్ట్ర ... వారు ...న్నదనీ మంత్రి చెప్పారు. ...కేంద్రం ఇందుకు అంగీకరించవలసి ...నే శాతాన్ని ఆయన వెల్లడించారు.

పికి హైదరాబాద్‌లోవున్న ప్రభుత్వోద్యోగుల ...మ్యూనిటీ కోఆపరేటివ్ స్టోర్సులో 5, 6 రోజులుండే బియ్యం లేక ఒక గ్యాడు చొప్పున పంపిణీ ప్రస్తావించి ఇల్లా ఎందుకు జరి...గుతోందో కమిష్నరు బాధ్యులైనవారిపై చర్య తీసుకుంటామనీ, వెంటనే కావలసినవాటిని పంపకం చేయమని అధికారులను ఆదేశిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జంటనగరాలలోవున్న గోడౌన్‌లలో ప్రస్తుతం 20 వేల టన్నుల బియ్యం నిల్వ వున్నట్లు మంత్రి వెల్లడించారు. సక్రమంగా సరఫరా జరుగుతున్నదీ లేనిదీ గమనిస్తూ ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి విజ్ఞప్తిచేశారు.

జిల్లాల మధ్య విధించిన నిర్బంధాన్ని ఎత్తివేస్తూ, ఈ నిర్బంధం లేకపోవడంవల్ల హైదరాబాద్‌లో ఫిబ్రవరినెలలో తీవ్రకొరత ఏర్పడుతుందనీ, అటువంటి పరిస్థితులు కొన్ని అవుతుందనే ఈ నిర్బంధాన్ని విధించడం జరిగిందని మంత్రి వివరించారు.

రాయలసీమ ప్రాంతంలో ఎట్టి కరువు పరిస్థితులు ఏర్పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఇప్పటివరకే 2,000 టన్నుల విత్తనాలు పంపిణీ చేశామన్నా, పరిస్థితి ప్రస్తుతం ఎలావుందో తెలుసుకోడానికి రేపు కలెక్టర్‌తో మాట్లాడుతున్నట్లు కూడా మంత్రి వెల్లడించారు.

రేషనింగ్ అమలు విషయంలో పత్రికలు చేసిన సూచనలను దృష్టిలో పుంచుకొని ప్రధానమంత్రి ఢిల్లీలో జరిగే సమావేశం నుంచి అలాగే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవలసిందని పేర్కొన్నారు.

ప్రారంభంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పి.వి.నరసింహారావు, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ మర్రి చెన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వంయొక్క రేషనింగ్ ప్రతిపాదనను పూర్తిగా సమర్థించారు. అయితే ధాన్యాన్ని ప్రభుత్వం అధీనం చేసుకుని, రైతులకు, పంపిణీలకు ప్రతి పెద్ద పట్టణంలోను సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పరచవలసిందని కోరారు. ప్రతిపక్షాలతో కూడిన ప్రజాసంఘాలు వేసినట్లయితే వారు అవసరమైన సూచనలు చేస్తూ వుండగలరని ఆయన చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర్లు తమ ప్రసంగంలో ప్రస్తుతం బియ్యంలో రాళ్ళు, మట్టి అధికంగా వుంటున్నవనీ, ప్రభుత్వం ధాన్యం సేకరణ తన అధీనం చేసుకున్నప్పుడు వాణ్యతకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన కోరారు. మాటికి 26 వంతుల ధాన్యం దొంగవ్యాపారంలో పోతున్నదనీ, ఇందువల్ల పన్నులకు నష్టం అమ్ముకోవడమ్లో నష్టం వస్తోందని ఆయన అన్నారు. ధాన్యం సేకరించినప్పుడు రైతులకు గిట్టుబాటుధర నిర్ణయించాలని కోరారు. ఆహారపంట్లను సక్రమంగా వినియోగించుకొని, పంచాయతీ సమితులలో చౌకదుకాణాలు పెట్టినట్లయితే రేషనింగ్ అమలు సాధ్యపడుతుందన్నారు. మన రాష్ట్రంలో పండే ధాన్యంపై మనకెంత కావాలో చూచి, మిగిలినదానిని ఇతరులకు యిచ్చే నిర్ణయాధికారం మనకే వుండాలని ఆయన అన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎస్. డి) రేషనింగ్‌ను వ్యతిరేకించారు. రజాకార్ల సమయంలో ఎన్ని యిబ్బందులను పడవలసి వచ్చిందో ఇప్పుడు కూడా రేషనింగ్ పెడితే అదే యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ రేషనింగ్ మనకు అవసరమని గట్టిగా చెప్పాలని ఆయన కోరారు.

...విలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థతవల్లనే ఈ అమలుపెట్టవలసి వస్తున్నదని రేషనింగ్ పెట్టేముందు ప్రతి కుటుంబానికు ఒక దుకాణం పుండేలా చూడాలన్నారు. లండిగింజలు బాగ్రసంపిణీ చేయవలసి వుంటుందని ...గాతు అచ్చన్న రేషనింగ్ పెట్టే ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించవలసిందన్నారు. రేషనింగ్‌వస్తే ఎవరికి ధాన్యాన్ని నిల్వచేసుకుంటారని, అప్పుడు ...పుడే, చివరికి దొంగతనాన్ని ప్రోత్సహించినట్లవుతుందని అన్నారు. స్వేచ్ఛావ్యాపారాన్ని కంట్రోళ్లు దేశానికి ...కలుగజేస్తాయని హెచ్చరించారు.

శ్రీ జి. సి. వెంకన్న రేషనింగ్‌ను సమర్థించారు. పంపిణీకి అగిన సౌకర్యాలు ప్రత్యేకించి ఓయ్యం లభిస్తామని యిచ్చినట్లయితే అమలుపరచడానికి ఆరు నెలల గడువు యివ్వగలమని అన్నారు. ఇందుకు ప్రభుత్వం అంగీకరించి ...గ్రామాల్లో చౌకదుకాణాలను పెట్టినట్లయితే ...తెలుసు అవుతుందని సూచించారు. ...ధాన్యాలను పూర్తిగా అవసరంగా ...ర్చు ఎక్కువ చేయవద్దని ఆయన కోరారు.

టి. కె. ఎల్. శర్మ మాట్లాడుతూ లక్షల టన్నుల ధాన్యం సంగతి. సరిగా లేకపోతే దొంగలసంగా నిల్వలు చేసుకోడానికి దారి తీస్తుందని అందువల్ల ప్రతివారికి లంచు బాక్సులో వుండేవిధంగా ప్రభుత్వ సంస్థలద్వారా సరఫరా చేస్తున్నట్లు చేయాలన్నారు.

శ్రీ పూలసుబ్బయ్య (కమ్యూ) ఇప్పుడు ముతక బియ్యం కానీ కనీసం రాగులు, జొన్నలు కూడా అనేక ప్రాంతాలలో లభ్యం కావడం లేదని అన్నారు. ఇ. సి. కెనాల్ దగ్గర రైతులవద్ద ధాన్యం వున్నా ప్రభుత్వం గాని, టోకు వ్యాపారస్థులు గాని కొనలేదని అన్నారు. ఇది కావాలని కొరతను కల్పించడం కూడా అని ఆయన ప్రశ్నించారు. అందువల్ల మిగులు ప్రాంతాల నుంచి తీసుకుని విల్వజేసి తరుగు ప్రాంతాలకు పంపుతూ వుండాలని కోరారు. కార్మిక కేంద్రాలలో ప్రతి 500 మందికి ఒక చౌక దుకాణాన్ని ఏర్పరచాలని కోరారు.

శ్రీ సలావుద్దీన్ ఒవైసీ బియ్యం చౌక దుకాణాలను కాంగ్రెస్ వర్గం వారికే యిచ్చారనీ, అధికారుల ఏజంటులో ప్రభుత్వ జోక్యం ఎక్కువయిందనీ ఆరోపించారు.

శ్రీ కె. రాజమల్లు (క్రాం) రేషనింగును సమర్థించారు. అయితే పట్టుదలతో సమర్థవంతంగా అమలు చేయడం అవసరమన్నారు. ఎవరైనా అక్రమ చర్యలకు పూనుకుంటే ఎక్కడపాటం లేకుండా శిక్షించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని, లేనట్లయితే రేషనింగ్ అమలు దుస్సాధ్యమని ఆయన అన్నారు.

శ్రీ కె. ఎస్. నారాయణ (కాం) రేషనింగ్ వ్యతిరేకించారు. ఈ నాటి ... వల్ల ఇది సాధ్యం కాదని అన్నారు. ఈ విధానాన్ని అమలు చేయాలన్న ప్రభుత్వం అశ్రద్ధ ఎక్కువైన దన్నారు. జిల్లాల మధ్య స్వేచ్ఛగా రవాణా జరగేట్లు చూడాలని కోరారు. సికిందరాబాద్‌లో గత అయిదు రోజులుగా ప్రభుత్వోద్యోగుల కమ్యూనిటీ కోఆపరేటివ్ స్టోర్సులో బియ్యం లేదనీ, ఈ పరిస్థితులలో రేషనింగ్ సాధ్యం కాదనీ, దాని వల్ల అప్రతిష్టమాత్రం ఎస్తుందని అన్నారు.

శ్రీవంక సత్యనారాయణ (కమ్యూ) రేషనింగ్ అమలు సరిగా జరగాలంటే ధాన్యాన్ని రైతులనుండి ప్రభుత్వమే సరాసరి కొనాలని సూచించారు. ఆర్టిస్టాకులను ఏర్పాటు చేసేందుకు సర్వాధికారాలు ప్రభుత్వానికే వుంటే మలభవువుతుందనీ, లేట్లయితే మిల్లర్లు ధాన్యాన్ని తీసుకొని రైతులను నానాబాధలు పెడుతున్నారని అన్నారు.

—:o:—

కేరళ స్కూళ్ల గ్రంథాలయాలు

అబ్బాస్ ప్రభృతుల పుస్తకాల తొలగింపు

త్రివేండ్రం, ఆగస్టు 5— కేరళ స్కూళ్ల గ్రంథాలయాల్లో, వుండదగు పుస్తకాల జాబితానుంచి శ్రీయుతులు ముల్కరాజ ఆనంద్, కె. ఎ. అబ్బాస్, మాక్సిం గోర్కీ, పుస్తకాల మలయాళ అనువాదాలు, శ్రీయుతులు ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, అచ్యుతమీనన్, జోసెఫ్ ముండెస్సేరీ (కమ్యూనిస్టు ప్రభుత్వంలో మంత్రి) వ్రాసిన పుస్తకాలతో పాటు మొత్తం 233 పుస్తకాలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కొన్ని సంవత్సరాల క్రితం, ప్రజల ఫిర్యాదుల కారణంగా ప్రభుత్వం నియమించిన ఒక సంఘం సిఫార్సుల ననుసరించి ఈ ఉత్తర్వులు జారీ చేయబడినాయి.

తిమ్మారెడ్డి సూచన

(3 వ పేజీ తరువాయి)

ఖర్చుచేయండి అంటారు. మన ముఖ్యమంత్రి రాష్ట్రం పెట్టిన ఖర్చు కొంతవరకైనా కేంద్రం భరించాలని అర్థికమంత్రికి నివేదించారు. పరుసగా 5 ఏండ్లు వానలు లేని ప్రాంతాలు వున్నాయి. మనకు భగవత్కృపే కావాలి.''

''కరువు నివారణ ప్రాంతాల్లో శాశ్వత క్షామనివారణ జరగాలి. బావులు త్రవ్వడానికి సహాయం చేస్తున్నాము. ఈ సహాయం 750 నుంచి 2,000 చేసేవరకి ఇది పుచ్చుకొనే వారి సంఖ్య తగ్గినది. కోటిరూపాయలుపెట్టి ఒక ప్రాజెక్టు కడితే రాయలసీమలో మూడేళ్లు నీళ్లు రాలేదు. క్రిందటేడు నీళ్లు బాగా వచ్చాయి. భూగర్భములోని జలాన్ని పైకి తెచ్చే ఏర్పాట్లు, అందుకు విద్యుచ్ఛక్తి వినియోగించే పనులు చేస్తున్నాము. డెల్టాజిల్లాలలో రైతు కష్టపడి పండించినా కుర్రకారు సినీమాలకు, హోటళ్లకు, రైసు మిల్లులకు వ్యయం చేస్తున్నారు. రైతుకు కష్టం దక్కాలి. డెల్టా జిల్లాలలోనే 70, 80 లక్షలదాకా ఆదాయమున్న తిప్పు బకాయిలు ఉచ్చుకు 5, 10 లక్షలకు తగ్గాయి. పర్వాలు సకాలానికి రానందున ఈ రాష్ట్రమే గాక నాలుగు రాష్ట్రాల పంట అందక దెబ్బ తిన్నాయి. క్షామనివారణ నిబంధనలు మార్చే ఆలోచనలు ప్రభుత్వాలు జరుగుతున్నాయి. ఒకవైపులో అవి ఒక స్వరూపానికి రావచ్చు. 10 వేల బావులకు విద్యుచ్ఛక్తి అందజేయడానికి ఈమధ్యనే ప్రభుత్వం మంజూరు చేసింది'' అన్నారు.

డెల్టాజిల్లాలు, రాయలసీమల్లో ఈఏడు పరిస్థితి బాగుండలేదని, అందువల్ల ప్రభుత్వం రైతుల కష్టాలు గమనించి వ్యవహరించాలని కాంగ్రెస్‌పక్షంలోని శాసనసభ్యులు తమ గోడును వివరించారు. మరల ఇంకోలోజు సమావేశాన్ని ప్రజల కష్టాలు తెలుసుకుంటామని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వెల్లడించారు.



రక్షణమంత్రి శ్రీ చవాన్ భారత సైన్యాన్ని అభినందించడానికి స్వయంగా కార్గిల్‌కు వెళ్లారు. మొన్న ఆదివారంనాడు అక్కడ ఆయన మాట్లాడారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాల దర్యాప్తు

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 4 : ఆంధ్ర విశ్వవిద్యాలయాల వ్యవహారాల దర్యాప్తు ... నేడు శాసనసభలో శ్రీ వావా ... ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు. అది అధికార రీత్యా దర్యాప్తు అని ఆయన పేర్కొన్నారు. ఈ దర్యాప్తు చేయడానికినియమింపబడినన్యాయమూర్తి శ్రీ గోపాల కృష్ణనాయర్‌కు లాంఛనమైన షరతులు ఏమీ జారీచేయలేదు.

తాను 1964 అక్టోబర్‌లో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, విద్యావేత్తలు మహాసభలో సెకండరీవిద్యాపాఠ్యప్రణాళిక, పరీక్షలు మొదలయిన సమస్యలను గురించి చర్చించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ బి. రామమూర్తికి తెలియజేశారు. ఆ మహాసభ సిఫార్సు ప్రభుత్వం పరిశీలనలో వుంది. విశ్వవిద్యాలయం స్థాయి పరీక్షల సంస్కరణలలో, విషయాలలో ఆటువంటి ప్రతిపాదనలు ఏమీ లేవని మూడు విశ్వవిద్యాలయాలు తెలియజేశాయి.

తిరుపతి ఘాట్‌రోడ్డుపై బస్సులు

తిరుపతినుంచి తిరుమలకు ఘాట్‌రోడ్డుపై తిరుపతి దేవస్థానం వారు బస్సు సర్వీస్ నడుపుతున్నారని శ్రీ విశ్వేశ్వరరావుకు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆ మార్గంలో 50 బస్సులు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. సరాసరి రోజుకు 30 బస్సులు ఘాట్ రోడ్డులో తిరుగుతున్నాయని ఆయన అన్నారు. 10 బస్సులు చెడి పోయాయి. ఏడేండ్ల నాటి పాత బస్సులను వేలంలో విక్రయించేందుకు సంకల్పించినట్లు వాటి స్థానంలో కొత్తవాటిని మంజూరుచేసినట్లు వివరించారు. విద్యుత్ త్రాటి మార్గం (రోప్‌వే) మంజూరు చేసే విషయం పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ టి. టి. దేవస్థానంవారు దేవస్థానం సర్వీస్‌లో పదవీ విరమణ చేసిన ప్రభుత్వోద్యోగులను నియమించినట్లు చెప్పారు. ప్రస్తుతం ముగ్గురు ఉద్యోగులు ఉన్నారు. ఆ ఉద్యోగుల అర్హత, పూర్వాపరాలను పరిశీలించిన పిదప దేవస్థానం ధర్మకర్తల సంఘం ఈ నియమకాలు జరిపిందని ముఖ్యమంత్రి వివరించారు. ఆ ముగ్గురు ఉద్యోగులు నెలకు 250 రూపాయలకు పైగా వేతనం పొందుతున్నారు.

శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ టి. టి. దేవస్థానానికి చెందిన 200 సింధ్రీ లవులు 1.2.64 నుంచి 28.2.65 మధ్య వతుగ్రాసం లేక మరణించాయనే ప్రకటనలో వాస్తవం లేదన్నారు.

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇతరత్రా గ్రామాలువచ్చే దేవాలయాలువేరే టి.టిదేవస్థానానికి చేరినవనిచెప్పారు.అయితేతిరుమల తిరుపతి దేవస్థానాలకు చేరియున్నకొన్ని దేవాలయాలను ఈ దేవస్థానం వారే నిర్వహిస్తున్నారు. 1963—64 నాటికి దేవస్థానం వారు నగదు (గ్రాంటులు ఏమీ యివ్వలేదు.

శ్రీ మహేంద్రనాథ్ వేసిన ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి నగర్— కర్నూలు తాలూకాలోని దేవాలయాల జాబితా ఇచ్చారు. ఆ దేవాలయాల ఆదాయం తక్కువగా వుందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుత యాజమాన్యం పై ఫిర్యాదులు వున్న చోట్ల ఉత్తమ నిర్వహణ అవసరమైన చోట్ల సంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ముఖ్యమంత్రి జాబితా ప్రకారం నగర్—కర్నూల్ తాలూకాలో 20 దేవాలయాలు వున్నాయి.

శ్రీ కె. మారారెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ నెల్లూరు కడపజిల్లాల ప్రాంతీయ సంఘాలను ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు. అవినీతితో సహా పెక్కు తీవ్ర ఆరోపణలు వచ్చిన మీదట ఈ చర్య తీసుకున్నట్లు ఆయన తెల్పారు. నెల్లూరులోని హిందూమత ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్, ప్రాంతీయసంఘంలో వున్న అన్ని అధికారాలకు వినియోగిస్తూండగా నెల్లూరు, కడపజిల్లాలకు కొత్త ప్రాంతీయ సంఘాలు ఏర్పాటు చేయడం అవసరమని భావించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ రాజగోపాల నాయుడుగారల ప్రశ్నకు అర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి సమాధానమిస్తూ పెన్షన్‌లలో సర్దుబాట్లు తర్వాత మిగిలిన భాగాన్ని వైద్యపరీక్ష జరిగిన తేదీనుంచి అమలు జరిగే విధంగా చెల్లిస్తున్నట్లు తెల్పారు. పెన్షన్ పొందవలసిన వ్యక్తి వైద్య పరీక్ష అనంతరం మరణిస్తే, సర్దుబాట్లు తర్వాత మిగిలిన పెన్షన్ అతని వారసులకు చెల్లించబడుతున్నది.

దంపుడు బియ్యం పరిశ్రమలకు ఋణాలు

ఖాదీ గ్రామోద్యోగ మండలివారు 1963—64, 1964—65సంవత్సరాలలో దంపుడుబియ్యం పరిశ్రమకు ఋణాలు యిచ్చినట్లు శ్రీ విశ్వేశ్వరరావుకుఅర్థికమంత్రి చెప్పారు. వనల సంఖ్యను అనిశ్చితిచేసే సూపర్‌వైజర్ల సంఖ్యను సూచించే ప్రకటనను మంత్రి సభముందు వుంచారు. కొన్ని ఋణాలు తిరిగి చెల్లించబడినవని మంత్రి చెప్పారు. పరిస్థితి వివరించే ప్రకటనను సభముందువుంచారు.

రద్దు అవుతున్న సంఘాలకు ఖాదీ బోర్డువారు లాకీదులు జారీచేస్తున్నారని మంత్రి తెల్పారు. ఆ సంస్థల జమా ఖర్చులను ఖాదీబోర్డు వారిచే నియమింపబడిన ఆడిటర్లు ఆడిట్ చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా ముతకనూర్ పారిశ్రామిక సహకార సంఘాలలో ద్రవ్య దుర్వినియోగానికి సంబంధించిన విషయాలు బయటపడలేదని శ్రీ రాఘవులుకు అర్థికమంత్రి తెలియజేశారు. ఆ సంఘానికి ప్రభుత్వం ఇంతవరకు 34862 రూపాయల 50 పైసలు సహాయం యిచ్చిందని తెలియజేశారు.

మరో ప్రశ్నకు అర్థికమంత్రి సమాధానమిస్తూ ముంకసూరులోని ఖాదీ బహుళార్థ సాధకపారిశ్రామిక సంఘంలో 1958 నుంచి 1964 వరకు 11,800 రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు చెప్పడం వాస్తవం కాదన్నారు.

వాణిజ్యపరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆ సంఘాన్ని 8.12.1964 వ తేదీన తనిఖీ చేశారు. 45,660 రూపాయలు ఋణం, 42515 రూపాయలు గ్రాంటుగాను మొత్తం 88175 రూపాయలు ఈ సంఘానికి ఇంతవరకు యిచ్చినట్లు మంత్రి చెప్పారు.

నిరాయుధీకరణపై కొత్త ఒప్పందాలు

వియత్నాం సమస్య విఘాతంగా వున్నట్లు రష్యా అభిప్రాయం

వాషింగ్టన్, ఆగస్టు 5 : అణ్వస్త్రాల కంట్రోలు, నిరాయుధీకరణ విషయంలో ఇతర ఒప్పందాలను కుదుర్చుకోవడంలో జరుగుతున్న కృషి పురోగతి చెందడానికి వియత్నాం పోరాటం విఘాతంగా పరిణమించినట్లు సోవియట్ యూనియన్ భావిస్తున్నదని అమెరికా సంచార రాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ గతరాత్రి చెప్పారు.

బరోపా రాజ్యాంయాత్రను ముగించుకొని మొన్ననే తిరిగివచ్చిన శ్రీ హారిమన్ నిన్న అధ్యక్షుడు జాన్సన్‌ను కలుసుకొని తనయాత్ర ఫలితాలను గురించి తెలియజేశారు. (శ్రీ హారిమన్ మాస్కో వెళ్లినప్పుడు ప్రధాని శ్రీ కోసిగిన్‌తోకూడా మంతనాలు జరిపారు.)

శ్రీ హారిమన్ శ్రీ జాన్సన్‌తో చర్చలు జరిపిన అనంతరము విలేకరులతో మాట్లాడుతూ వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కార మార్గాన్ని రష్యా వాంఛిస్తున్నదన్న అభిప్రాయం తనకు కలిగినదన్నారు.

అణ్వస్త్రాల కంట్రోలు వంటి ముఖ్య సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ ఆతృతచెందుతున్నారన్న భావంకూడా తనకు కలిగినదని ఆయన చెప్పారు.

శాంతి ఉద్యమం నాయకులపై సైగాన్‌లో విచారణ

సైగాన్ ఆగస్టు 5 : దక్షిణ వియత్నాం శాంతి ఉద్యమానికి చెందిన 21 మంది సభ్యులను సైగాన్ సైనిక న్యాయస్థానం రెండురోజులపాటు విచారించింది. ట్రాన్ సవ్యాఖ్యా అనే సభ్యునికి 20 సంవత్సరాల కఠినశిక్షను గుయెన్‌లాంగ్, గుయెన్‌క్వీహా వాంగ్‌కు పది సంవత్సరాల కఠినశిక్షను, ఆయిదు సంవత్సరాల దేశబహిష్కారం శిక్ష విధించారు.

1964 తిరుపతి బ్రహ్మోత్సవాలు

శాసనసభలో ప్రశ్నలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4 : 1964లో తిరుపతిలో జరిగిన బ్రహ్మోత్సవంలో భక్తులకు శ్రీ వేంకటేశ్వర స్వామి సర్వ దర్శనం ఉదయం 7 లేక 7—30 గం. నుండి సాయంత్రం 7 లేక 7—30 గం.ల వరకు ఏర్పాటు చేశారని శాసన సభ ప్రశ్నోత్తర సమయంలో శ్రీ టి. బాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

ఈ రకంగా చేయటం వలన బ్రహ్మోత్సవానికి తిరుపతికి వచ్చిన వేలాది భక్తులకు దైవ దర్శనం లభించింది. ఆ రోజున ప్రత్యేకంగా అమ్మే అర్జితసేవ టికెట్లు అమ్మకం నిలిపి వేయ బడింది. అర్జితసేవ టికెట్లు అమ్మి ఉంటే భక్తులకు దైవ దర్శనం ఆలస్య మయి ఉండేది. ఈ టికెట్లు అమ్మనందు వలన దేవస్థానానికి ఆర్థికంగా నష్టం రాలేదు. పైగా అంతకు ముందు ఏడాదితో పోల్చిచూస్తే ఎక్కువ మొత్తం కూడ లభించిందని ముఖ్యమంత్రి వివరించారు.

తిరుపతి దేవస్థానం వారు హైదరాబాద్ మద్రాసు, బెంగుళూరు, బొంబాయి, ఢిల్లీ, విజయవాడ, మధురై, మంగుళూరు, తిరుత్తణి, కాళహస్తి, భద్రాచలం, శ్రీశైలం, దయానాగరి, తిరుచునాపల్లిలలో తమసమాచార కేంద్రాలను నెలకొల్పారని మరో ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియ చేశారు. వీటిలో కొన్ని కేంద్రాలను తిరుపతి దేవస్థానం నియమించిన వారే నిర్వహిస్తున్నారు. దయానాగరి, తిరుచినాపల్లి సమాచార కేంద్రాలను దైవభక్తి గల కొందరు నడుపుతున్నారు. ఢిల్లీలోని కేంద్రాన్ని ఎస్. వి. కళాశాల అధ్యాపకుడు, బొంబాయిలోని కేంద్రాన్ని బన్వ్వాడీలోని శ్రీనివాస దేవస్థానం మేనేజరు నిర్వహిస్తున్నారు.

తిరుపతి దేవస్థానం చేబట్టిన కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రజలకు తెలియ జెప్పటం, తిరుపతిలో గల సౌకర్యాల గురించి వివరించడం, దేవస్థానంలో జరిగే పండుగలు, ఉత్సవాల గురించి భక్తులకు వివరించడం, మొదలయినవి ఈ కేంద్రాలు చేయవలసిన పనులు.

ముందుగా రిజర్వేషన్లను ఈ కేంద్రాల ద్వారా చేసుకొనవచ్చును. తిరుపతి దేవస్థానం ప్రచురించిన చిత్రాలు, పుస్తకాలు ఈ కేంద్రాలలో అమ్ముతారు.

ఈ కేంద్రాలు కొన్నింటిలో ప్రతి సంవత్సరం సుప్రభాతంలో పాటలు జరిపి పిల్లలలో దైవభక్తి పెంపొందించేందుకు బహుమతులు మొదలయినవి ఇస్తారు. స్థానికులకు ఉపయోగకరంగా ఈ కేంద్రాలలో ప్రతివారం భజనలు జరుగుతుంటాయి అని ముఖ్యమంత్రి అన్నారు.

గోవాలో ఎన్నికలు

మైసూరు విముఖత్వం

బెంగుళూరు, ఆగస్టు 5 : గోవా భవితవ్య నిర్ణయానికిగాను తక్షణమే ఎన్నికలు జరపాలనే ప్రతిపాదనకు తాను అంగీకరించ లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు. ఇందుకు సంబంధించిన తన భావాలను, వాని పూర్వాపరాలనుంచి దూరంచేసి వ్యాఖ్యానించడం జరుగుతూ ఉన్నదన్నారు.

మైసూరు ప్రభుత్వం అభిప్రాయం ప్రకారం గోవాలో యదాస్థితి పదేళ్లవరకు కొనసాగాలి. ఆ తర్వాత గోవనులు తమ భవితవ్యాన్ని తాము నిర్ణయించుకోవాలి. పదేళ్ల అనంతరం ఎన్నికద్వారా భవితవ్య నిర్ణయాన్ని వారు కోరుకుంటే అందుకు మైసూరు అడ్డురాదనికూడా శ్రీ నిజలింగప్ప అన్నారు. గోవా కాంగ్రెసు అభిప్రాయం ఇదేవిధంగా ఉందన్నారు.

గోవనుల అభిప్రాయం ఎలా తెలుసుకోవాలి? ఎన్నికలు ఏ పద్ధతిలో జరగాలి? వగైరాలన్నీ ఇంకా చర్చనీయాంశాలుగా ఉన్నాయని మైసూరు ముఖ్యమంత్రి చెబుతూ ఈ ఏడాదిలోగా గోవాలో ఎన్నికలు జరగగలవని తాను భావించడంలేదని చెప్పారు.

రేషనింగ్‌తో పాటు ధాన్యం గుత్త సేకరణ అవసరం

ముగ్దుం సూచన : గవర్నర్ ప్రసంగంపై శాసన మండలిలో చర్చ సమాప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 4 :

రాష్ట్ర శాసన మండలిలో నిన్న సాయంకాలం గవర్నర్ ప్రసంగంపై కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ మాట్లాడుతూ, చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రులు చేసిన నిర్ణయంపట్ల హర్షం వెలిబుచ్చారు. అయితే రైతులనుండి ప్రభుత్వమే నేరుగా ధాన్యాలను కొనడంలో గుత్తాధికారాన్ని తీసికోనకపోతే, రేషనింగ్ జయప్రదంకాదని ఆయన అన్నారు.

ధరలను, స్పెక్యులేషన్‌ను అదుపులో సంఘాలను వేయాలనీ అన్నారు. అప్పులు, పెట్టడానికి ప్రభుత్వం కృషిచేయాలనీ, బ్యాంకు విద్యుచ్ఛక్తి బకాయిలు పంటే వాటిని సరిగా కుదుపు జాతీయంచేస్తే పరిస్థితి మెరుగు కాగలదని ఆయన అన్నారు. ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తూ రైతులకు బుణాలనివ్వాలనీ, వచ్చే కొద్దినెలలో ఆహారధాన్యాలు తక్కువగా ఉండే రోజులు కాబట్టి ప్రభుత్వం తీవ్ర పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందనీ అన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే దొంగ వ్యాపారస్థులపైనా, అక్రమ నిల్వదారులపైనా చర్యతీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోందో తమకు ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. వారిపై దేశరక్షణ నిబంధనలు ఎందుకు అమలు పరచరని ప్రశ్నించారు. రైతులో నాలుగవ వంతు మంది మిగులు భూములు ఉన్నవారేనని, వారే పెద్ద మిల్లర్లుగా తయారై దేశంలోని ఇతర ప్రాంతాలకు, చివరకు తూర్పు పాకిస్తాన్‌కుకూడా బియ్యాన్ని సరఫరా చేస్తున్నారనీ ఇలాంటివారిని అదుపులో పెట్టాలనీ కోరారు. అయితే వీరికి బలం ఎక్కువగా ఉన్నందువల్ల ప్రభుత్వం వారిపై చర్య తీసుకోవడానికి భయపడుతోందన్నారు.

ఎన్.జి.ఓ.ల కోర్కెలను ప్రస్తావించి, వారి సమస్యలను సానుభూతితో పరిశీలించాలనీ, ప్రత్యేక వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటుచేయకుండా దాన్ సంఘం సిఫార్సుచేసినవేతనాలను, కరువుభత్యాన్నిరాష్ట్ర ప్రభుత్వం అమలుచేసి ఉండవలసిందన్నారు.

అధికారభాషా బిల్లును రూపొందించే సమయంలో రాష్ట్ర రెండవ ప్రాంతీయ భాషగా ఉర్దూను పేర్కొనాలన్నారు.

సవ్యరక్షణ విషయంలో జాగ్రత్త చర్యలు అవలంబించడంవల్ల దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని 25 శాతం పెంచవచ్చునని శ్రీ కె. కోటిరెడ్డి అన్నారు.

సత్వర ఫలితాలు ఇస్తాయి గనుక మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను అధికంగా వెంటనే కలుగజేయాలని శ్రీ ఎం. సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ జి. గోపాలస్వామి ఎన్.జి.ఓ.ల కోర్కెలను బలపరచారు.

దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారధాన్యాలు దే

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల వర్తింపు

కేంద్రం పరిశీలన: మంత్రి సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 5

వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించే విషయం కేంద్ర కార్మిక ఉపాధి శాఖ పరిశీలిస్తున్నది.

ఈ విషయంపై సమగ్ర పరిశీలన జరిపి కనీసవేతనం చట్టానికి సవరణలు రూపొందించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు మూడవ పంచవర్ష ప్రణాళికలో భారత వ్యవసాయ కార్మికుల సమావేశాన్ని ముగింపు చేస్తూ కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

నేటి ఆదివారం సమావేశంలో నాలుగు ఉపసంఘాలు చేసిన సూచనలు ఆమోదించారు. ఈ ఉప సంఘాలు కనీస వేతనాలు, ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ కార్మికులకు చెందిన లంచాలు అంశాలు పరిశీలించాయి.

దేశ వ్యాప్తంగా అందరికీ కనీస వేతనాలు చట్టం విస్తరింప చేయాలని ఒక ఉప సంఘం చేసిన సూచనను శ్రీ సంజీవయ్య ప్రస్తావించి అన్ని రాష్ట్రాలు ఇంకా కనీస వేతనాలను నిర్ణయించవలసిందని అన్నారు. కొన్ని రాష్ట్రాలలో ఇది నిర్ణయింపబడినా రాష్ట్రాలకంతటికీ విస్తరింప చేయలేదు. ఈ చట్టం సరిగా అమలు జరుపబడేందుకు కార్మిక శాఖను పటిష్టం చేసినప్పటికీ భూమిలేని కార్మికుల స్థితిగతులు జాగుపడవనీ, స్వయం చేతక సంస్థల సహాయం లేనిదే ఈ సమస్యను పరిష్కరించటం కష్టమనీ ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం వర్తింపు గురించి అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులకు, కార్మిక మంత్రులకు వ్రాయటం జరిగింది. అయితే కొన్ని రాష్ట్రాలనుండి మాత్రమే సమాధానాలు అందినవి.

వ్యవసాయ కార్మికుల సౌభాగ్యం పెంచిందానికి కృషిచేస్తున్న వివిధ సంస్థల మధ్య సంపూర్ణ సహకారం లేని విషయం నిజమేనని శ్రీ సంజీవయ్య అంగీకరిస్తూ ఈ సహకార సాధనకు తాను కృషి చేయనున్నట్లు అన్నారు.

గృహాలు కాకపోయినా కేవలం స్థలాలయినా ఇళ్లులేని కార్మికులకు కేటాయించాలనే సూచనకు ఆమోదం తెలుపుతూ దీనివలన ప్రభుత్వానికి 90 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని ఇంత మొత్తాన్ని ప్రణాళిక సంఘంవద్ద నుండి కోరటం సమంజసం కాదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రయోగాత్మకచర్యగా పెద్దఎత్తున కార్మిక దళాన్ని ఒకటి ఏర్పాటు చేయాలని ఒక ఉప సంఘం చేసిన సూచనను సర్వసభ్య సమావేశంలో కొందరు సభ్యులు సమర్థించారు. దీనివలన భూమిలేని కార్మికుల పైన్నాన్ని తయారు చేసినట్లవుతుందనీ, వారికి పనిలేని సమయంలో జీతాలు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైన పడుతుందనీ వారు పేర్కొనగా వారు.

వ్యవసాయ కార్మికుల స్థితిగతులు పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ సూచించారు.

పార్లమెంటు పక్షాల సమావేశాలు

కొన్ని చర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : ఆగస్టు 10 నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో కన్ బ్యుంధంపై చర్చ, అంతర్జాతీయ వ్యవహారంపై చర్చ జరగటంతో బాటు పెక్కు బిల్లులు కూడా చర్చకు వస్తాయి.

లలిత్‌నారాయణ్ విశ్వవిద్యాలయం అర్డినెన్సుకు బదులుగా ఒక బిల్లు, బోనస్ అర్డినెన్సుకు బదులుగా మరొక బిల్లు ఈ సమావేశాలలో ప్రతిపాదిస్తారు.

భారత సార్వభౌమత్వానికీ, సమైక్యతకు భంగం వాటిల్లే చర్యలలో పాల్గొనే వ్యక్తులపైనా, సంస్థలపైనా ఉక్కు చర్య తీసుకొనేందుకు పార్లమెంటు అనుమతిని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించనున్నది. భారత అధికార రహస్యాల చట్టం క్రిందకు వచ్చే నేరాలన్నీ జామీను రహితనేరాలుగా పరిగణించేందుకు ఆ చట్టానికి ఒక సవరణను చేస్తూ ప్రభుత్వం మరొక బిల్లును ప్రతిపాదించనున్నది.

నేర నిరోధక చట్టంలో గల అత్యవసర అధికారాల పర్యవేక్షణలేని దేశ వ్యతిరేక నేరాలను ఈ చట్టం క్రిందికి తెస్తూ ఒక బిల్లును ప్రతిపాదించ బోతున్నారు.

అధికార భాష తీర్మానంపై చర్చ శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలను చట్టబద్ధం చేస్తూ అధికార భాషా చట్టంలోని 3వ విభాగానికి సవరణ తెస్తూ మరొక బిల్లుపై చర్చ ఇప్పటి కార్యక్రమంలో ఉన్నాయి.

సమితి పరిశీలక సంఘానికి నివేదించేందుకై పేటెంట్స్ బిల్లును ఈ సమావేశంలోనే ప్రతిపాదించనున్నారు. ఎస్టేట్ డ్యూటీ, ఆస్తిపన్ను, బహుమతిపన్ను, ఆదాయపు పన్ను, కంపెనీల సర్‌టాక్స్ చట్టాలలో గల కొన్ని విభాగాలను సవరిస్తూ సవరణలు తెచ్చే బిల్లులు కూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది.

గోవా, దమ్యూ, డామన్ (బదలీ) బిల్లుపై చర్చ జరిగేటప్పుడు బహుశా గోవా విషయమై ప్రస్తావన రావచ్చు. ఈ కేంద్ర పాలిత ప్రాంతాలలో గల ఉద్యోగ నిభంధనలను కేంద్ర ప్రభుత్వోద్యోగ నిబంధనలకు అనుగుణంగా ఈ బిల్లు ద్వారా మార్పు చేస్తున్నారు.

ఇవి గాక రెండు సభల ముందు గల వాటిలో బెనారస్ హిందు విశ్వవిద్యాలయం సవరణ బిల్లు, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం సవరణ బిల్లు పారిశ్రామిక వివాదాల రెండవ సవరణ బిల్లు, స్వర్ణ నియంత్రణ బిల్లు ఉన్నాయి.

ఎక్కువ గ్రాంట్లను అదనపు నిధులను కోరుతూ ప్రతిపాదించబడే తీర్మానాలను చర్చించటం, ఆమోదించటం అర్థిక విభాగపు కార్యక్రమంలో చేరి ఉన్నాయి. కేరళలో ఖర్చు చేయబడే మొత్తానికి అనుమతి కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టగలదు.



యుగోస్లావియన్ ఆహార శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆహారసంస్థ ఏర్పాటుకొరకు జూలై 31 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేశారు. దేశీయ శాఖామంత్రి శ్రీ నందా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్లానింగ్‌కమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా ఈ చిత్రంలో ఉన్నారు.

వియత్నాం సమస్య :

భద్రతా మండలిలోని ఆరు సభ్య దేశాల మంతనాలు

న్యూయార్క్, ఆగస్టు 5 :

భద్రతా మండలిలోని శాశ్వత తేతర సభ్య దేశాల ప్రతినిధులు నిన్న సమావేశమై వియత్నాం సంక్షోభాన్ని గురించి ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొన్నారు.

వియత్నాం సమస్యకు సంప్రదింపుల ద్వారా పరిష్కారాన్ని సాధించడానికి సమితి ఏదైనా ప్రతిపాదనను చేయాలన్న అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన విజ్ఞప్తి గురించి ఈ సమావేశాన్ని జరిపారు.

శాశ్వతేతర సభ్య దేశాలయిన నెదర్లాండ్స్, జోర్డాన్, బొలీవియా, ఉరుగ్వే ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి మలేషియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణ రమణి అధ్యక్షత వహించారని అభిజ్ఞ వర్గాలవారు తెలియ జేశారు.

వీరి మంతనాల ఫలితం ఎలా ఉంటుందో ముందుగా చెప్పడం కష్టమైనప్పటికీ, వియత్నాం పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడానికి అవకాశం లేక పోలేదని ఈ వర్గాలవారు చెప్పారు.

మండలి సమావేశానికి అమెరికా ఎలాంటి అభ్యంతరాన్ని చెప్పడం లేదు కాని, రష్యా వైఖరి మాత్రం అచిత్రతంగా ఉంది.

జాన్సన్‌కు టేలర్ నివేదిక

వాషింగ్టన్, ఆగస్టు 5 : వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానం సరి అయిన సడేనని తాను భావిస్తున్నానని సైగాన్‌లో అమెరికా రాయబారిగా పని చేసిన జనరల్ మాక్స్‌వెల్ టేలర్ నిన్న అధ్యక్షుడు జాన్సన్‌కు తెలియ జేశారు.

అయితే శాంతి పునరుద్ధరణకు కొంత కాలం పట్టగలదని జనరల్ టేలర్ అన్నారు.

అధ్యక్షుడు జాన్సన్ ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, వియత్నాంలోని పరిస్థితిపై జనరల్ టేలర్ నుంచి సమగ్రమైన వివేచిక తనకు అందినదని, అందులో విషయాలు తనకు సంతృప్తిని కల్గించాయని చెప్పారు.

జపాన్ ప్రధాని సూచన

టోక్యో, ఆగస్టు 5 : వియత్నాం సంక్షోభాన్ని పాశ్చాత్య రాజ్యాల హేతువాదంతోను, బలప్రయోగంతోను కాక ఆసియా రాజ్యాలు ఇంగితజ్ఞానంతోనే శాంతియుతంగా పరిష్కరించేందుకు తోడ్పడడం తనకు ఇష్టమని జపాన్ ప్రధాని శ్రీ ఇసాకోసాటో నిన్న పార్లమెంటులో ప్రకటించారు.

చైనా జోక్యం చేసుకోదని బుండీ విశ్వాసం

వాషింగ్టన్, ఆగస్టు 5 : కమ్యూనిస్టు చైనా ప్రస్తుత పరిస్థితులలో వియత్నాం పోరాటంలో నేరుగా జోక్యం చేసుకొన గలదని తాను భావించడం లేదని అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ విలియం పి. బుండీ నిన్న ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

థాయ్‌లెండ్‌లో కమ్యూనిస్టుల రహస్య పోరాటం

బాంగ్‌కాక్, ఆగస్టు 5 : థాయ్‌లెండ్‌పై కమ్యూనిస్టులు రహస్య యుద్ధాన్ని ప్రారంభించారని థాయ్ ఉపప్రధాని జనరల్ ప్రాఫాస్ కార్బ్ థీన్ నిన్న ఆరోపించారు.

థాయ్‌లెండ్‌ను పరిరక్షించడానికి అమెరికా మరింతగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వియత్నాంలో సామాన్య ప్రజల హతం

సైగాన్, ఆగస్టు 5 : పీట్‌కాంగ్ గెరిల్లా స్థావరాలపై అమెరికా సైనికులు దాడి జరిపిన సమయంలో సామాన్య ప్రజానీకం హతం కావడం దురదృష్టకరమైన విషయమని అమెరికన్ సైనికాధికారులు పేర్కొన్నారు.

అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోకుండా తగు జాగ్రత్తను తీసుకొనడం జరుగుతున్నదని మేజర్ జనరల్ లూయిస్ వాల్ ప్రకటించారు.

గ్రీస్‌లో ప్రభుత్వ పతనం

ఏథెన్స్, ఆగస్టు 5 : గ్రీస్‌లో మూడు వారాల క్రితం ఏర్పాటైన శ్రీ జార్జ్ అథెనాసియాడెస్ నోవాస్ ప్రభుత్వంపై విశ్వాస ప్రకటన తీర్మానాన్ని పార్లమెంటు నేడు 167-131 వోట్లు తేడాతో తిరస్కరించింది.

దీనితో నోవాస్ ప్రభుత్వం నేడు పడిపోయింది. తన ప్రభుత్వం రాజీనామా చేయగలదని శ్రీ నోవాస్ వెంటనే ప్రకటిస్తూ, కొత్త ప్రభుత్వం ఏర్పడయేవరకూ పార్లమెంటు అత్యవసర సమావేశాన్ని రద్దు చేయవలసినదిగా ఉపసభాపతిని కోరారు.

రక్షణమంత్రిని పదవీచ్యుతుని చేయడానికి ప్రధానమంత్రి చేసిన ప్రయత్నంపై వచ్చిన వివాదంలో రాజు కాన్‌స్టాంటైన్ జార్జ్ పపాండ్రూను పదవినుంచి తొలగించిన అనంతరము 21 రోజుల క్రితం శ్రీ నోవాస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

—:o:—

మద్రాసు-తిరుపతి బస్సు సర్వీసు సమస్య

ఈ 31 న ఉభయరాష్ట్ర ప్రతినిధుల చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 : మద్రాసు—తిరుపతి పట్టణాల మధ్య మద్రాసు ప్రభుత్వం బస్ సదుపాయాలను పునరుద్ధరించే విషయమై, ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వ ప్రతినిధుల మధ్య ఆగస్టు 31వ తేదీన చర్చలు జరుగుతాయి.

మోటారు వాహనాల పన్ను చెల్లింపుకు సంబంధించి ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడిన వివాదాన్ని పురస్కరించుకుని, మద్రాసు—తిరుపతి బస్సులు కొంత కాలం క్రితం నిల్పి వేయబడిన సంగతి పాఠకులకు తెలిసిందే.

ఈ నిల్పివేత మూలంగా దేవస్థానానికి నష్టం మేమైనా వచ్చిందా ? అని శాసన సభలో ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ సముఖ్యమంత్రిపై విమర్శలు వెల్లడించారు. బస్సులు నిల్పివేయబడినందు వల్ల దేవస్థానానికి ఎలాంటి నష్టం కలుగలేదని కూడా ఆయన తెల్పారు.

—:o:—

గ్రంథాలయ సర్వీసు ఏర్పాటు సాధ్యంకాదు

ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4 : రాష్ట్రంలోని గ్రామీణులకు విడిగా గ్రంథాలయ సర్వీసు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగిన సవధాన తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇటువంటి సర్వీసు ఏర్పాటు చేయడానికి కాని లేక బిల్లా లైబ్రేరియన్లను ప్రభుత్వోద్యోగులలో సమానంగా గుర్తించడానికి కాని గ్రంథాలయ చట్టంలో అవకాశం ఏదీ కల్పించ బడలేదనీ, అందువల్ల ఇటువంటి ఏర్పాటు ఏదీ అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

అంతకు ముందు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ విడిగా గ్రంథాలయ సర్వీసు ఏర్పాటు చేయాలని, మంచి వేతనాల స్కేల్స్ మంజూరు చేయాలని, రాష్ట్రంలోని జిల్లా కేంద్ర లైబ్రేరియన్లకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్యమంత్రి సమాధానం అనంతరం శ్రీ తెన్నేటి మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన మంత్రి కొంత కాలం క్రితం ప్రకటించారన్నారు.

దానిపై దర్యాప్తు జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ఎరువుల మిక్శ్చర్ వ్యాపారంలో ప్రతిష్టంభన

విజయవాడ, ఆగస్టు 5 :

రాష్ట్రంలో ఎరువుల మిక్శ్చర్ల తయారుచేసే కంపెనీలకు ప్రభుత్వంవారు ఇంతవరకు సత్రజని ఎరువు సప్లయి చేయలేదని, అందు మూలంగా ఈ కంపెనీవారి వ్యాపారం స్తంభించిపోయినట్లు తెలుస్తోంది. దీని ఫలితంగా రైతులకు యీమిక్శ్చర్లు లభించని పరిస్థితి ఏర్పడింది.

విదేశీ మారకం కొరత మూలంగా సత్రజని ఎరువులు దిగుమతులు తగ్గిపోయాయి. అందుమూలంగా ఈ కంపెనీల వారికి కోటా యివ్వలేక పోతున్నాం అని ప్రభుత్వం వారి పస్తున్నట్టు కనిపిస్తోంది. అయితే ఏదో కొంత కాకపోతే కొంతైనా దేశంలోకి ఈ దిగుమతులు వస్తున్నాయి. దానిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా వస్తున్నది. రావలసిన దానిలో వచ్చిన దామాషా ప్రకారం ఈ కంపెనీలకు కూడా ఇవ్వకూడదా ? కొంతైనా వ్యాపారం చేసుకోవాలికి వీలుంటుంది. రైతులకు కొంత ఉపయోగకరంగా ఉంటుందని ఈ కంపెనీల ప్రతినిధులు వాదిస్తున్నారు. తమకు సత్రజని ఎరువులు సప్లయి చేయటం ప్రభుత్వానికీ, రైతులకు కూడా లాభమేనని వీరు వాదిస్తున్నారు. రైతులే కనక ఈ ఎరువుల మిశ్రమాలు కలుపుకుంటే పరైన పాళ్లు వారికి లభియక పోవటం కొంతా వృధా కూడా కావటం జరుగుతున్నాయని, ఒక బస్తా సత్రజని ఎరువు తమకు సప్లయి చేస్తే, పరైన పాళ్లలో కలిపి రైతుకు పనికి వచ్చే ఎరువు నాలుగు బస్తాలు తయారు చేయగలమని ఇది ప్రభుత్వానికి రైతులకు కూడా లాభదాయక మని వారు వాదిస్తున్నారు.

ఆంధ్ర దేశం మొత్తం మీద ఈ మిక్శ్చర్లు తయారు చేసే కంపెనీలు సుమారు 30 ఉన్నట్లు తెలుస్తోంది. అందులో పెద్ద కంపెనీలు 6, మధ్యరకం మరో 12, మిగతావి చిన్న కంపెనీలు ఉంటాయని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం కంపెనీల ఉత్పత్తిని బట్టి పెద్ద కంపెనీల వారికి ఎక్కువ, మధ్యరకం కంపెనీల వారికి, కొంత తక్కువ. చిన్న కంపెనీల వారికి మరీ తక్కువ ఇవ్వటం పరిపాటి. కాని ఇప్పుడు 1964 అక్టోబరు నుండి ఇంతవరకు వారికి ఏ మాత్రం కూడ సత్రజని ఎరువు ఇవ్వలేదని చెపుతున్నారు. ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం బొత్తిగా వారిని నిరుత్సాహ పరుస్తోందని మద్రాసు ప్రభుత్వం 50%, కేరళ 40% ఇస్తున్నదని వైజాగ్ ప్రభుత్వం తమ కింత కూడా లంటే అంత ఇస్తి పూర్తిగా ప్రోత్సాహ పరుస్తోందని, ఆంధ్రప్రభుత్వమే మరీ అన్యాయంగా ఉందని వీరు తమ అసంతృప్తి ప్రకటించారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరు వీరికి కేటాయింపు చేయాల్సి ఉన్నది. ఈ విషయాన్ని అనేక విజ్ఞప్తుల ద్వారా వ్యవసాయ శాఖ అధికారులకు, మంత్రులకు విన్నవించుకున్న ఫలితం మాత్రం ఇంకనూ శూన్యంగా ఉన్నట్లు ఈ కంపెనీల ప్రతినిధులు చెపుతున్నారు.

కలకత్తాలో హర్తాళ్

[వ పేజీ తరువాయి]

సీల్డా డివిజన్‌లో రైళ్లు ఆపివేసినా, లూర్బు ఈశాన్య రైల్వేలోని పావురా డివిజన్‌లో రైళ్లకు (దూర ప్రాంతాలకు పోయేవాటితో సహా) ఎట్టి ఆటంకం కలుగలేదు.

ఉదయం బయలుదేరి వెళ్లవలసిన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్, ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్సుకు చెందిన విమానాలు నిర్ణీత కార్యక్రమం ప్రకారం దం విమానాశ్రయంనుంచి బయలుదేరి వెళ్లినవి.

కలకత్తా మార్కెట్ల పరిస్థితి

కలకత్తా మార్కెట్లు నేడు అధికార యుతంగా తెరచివున్నా హర్తాళ్ కారణంగా వ్యాపారం ఏమీ జరగలేదు.

సిల్దా డివిజన్‌లోని సోడేపూర్—ఖర్దా మధ్య లెవెల్ క్రాసింగ్ వద్ద రైల్వే లైనుపై ప్రేలుడు సామగ్రి విసిరారుకాని నష్టం ఏమీ జరగలేదు. రైల్వే లైను రక్షణకు పోలీసు బలగాన్ని వెంటనే రప్పించారు.

నేటి ఉదయం దండడం జంక్షన్‌పు ప్రేలుడు సామగ్రి విసరడం జరిగిందికాని, ఎవరూ గాయపడలేదు. రైలుకు నష్టం సంభవించలేదు.

సోడేపుర ఆగరపారాబారక్‌పూర్ ప్రాంతాల రైళ్లు ఆపడానికి మరిరెండు ప్రయత్నాలు జరిగినవికాని, వెంటనే అడ్డంకులు తొలగిందారు.

ఉదయం కొంతసేపు రైళ్లు ఆగిపోయినా, తర్వాత సీల్డా డివిజన్‌లో రైళ్ల రాకపోకలు మామూలుగా పునరుద్ధరించబడినవి.

కలకత్తా రేవులో కార్యక్రమాలకు అంతగా దెబ్బ తగలకపోయినా, పోర్ట్ కమీషనర్ కార్యాలయంవద్ద సిబ్బంది హాజరుమాత్రం చాలా పలచగా ఉంది.

ఆఫీసర్లు, దగ్గర ప్రాంతాల ఉన్న కొద్దిమంది మాత్రమే పనికి హాజరైనట్టు కలకత్తా రేవు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

జిల్లాల విభజన

(1 వ పేజీ తరువాయి)

లనను వారు రెవిన్యూమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

గుంటూరుజిల్లాను పునర్వ్యవస్థీకరించగలమని, నర్సారావుపేట కేంద్ర స్థానంగా కొత్త జిల్లాను ఏర్పాటుచేయగలమని ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించినట్లు వారు పేర్కొన్నారు.

దానికి రెవిన్యూమంత్రి సమాధానమిస్తూ ఇలా అన్నారు : "సమ్యూనిటీస్ పక్షాల్యా దృష్ట్యాయ పాత్రిహిత్యం ప్రాతిపదికగాను అలాంటివాటిని పునర్వభజించాలన్న ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలోలేదు. కొత్త జిల్లాలు కేంద్రస్థానాలుగా ఏర్పాటాలన్ని ఎత్తివేయలేదు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేసినట్లుగా మాకు తెలియదు. వివిధ జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్య, కొన్ని అలాంటాల స్థానాలని పెంచే సమస్య మాత్రం నిరంతరముగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి".

శ్రీ వావిలాల "ముఖ్యమంత్రి రచయిత్ర నర్సారావుపేట న్యాయవాదులు సంఘంవారు ఏర్పాటు చేసిన సన్మానసభలో మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటుచేయదలచిన జిల్లాకు నర్సారావుపేట కేంద్ర స్థానంగా ఉండగలదని స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన వివరాలు పత్రికలలోకూడా వచ్చాయి."

రాష్ట్రవిశ్వవిద్యాలయాల వ్యవస్థలలో మార్పులు

శాసనమండలిలో న్యాయశాఖామంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 : ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులపై నిన్న శాసనమండలిలో జరిగిన చర్చ ఆసంపూర్తిగా నిలిచి వుంటుంది.

ఈ బిల్లుల వల్ల విశ్వవిద్యాలయాల చట్టాలలో కొన్ని మార్పులు జరిగి, ఏకరూపం కలుగుతుంది.

ముఖ్యమంత్రి తరపున న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ బిల్లును ప్రథమ పఠనానికి ప్రతిపాదించారు. మేలుగా అభివృద్ధి చెందుతూన్న సమాజం పరిస్థితులకు అనుగుణంగా విశ్వవిద్యాలయ చట్టాలలోని నిబంధనలను తయారు చేయటమే ఈబిల్లుల ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయాల సెనేట్, అకాడమిక్ కౌన్సిల్, సిండికేట్లు నిర్మాణానికి సంబంధించిన ఏలాక మైన మార్పులు ఈ బిల్లుల వల్ల కలుగుతాయన్నారు.

విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు నియామక పద్ధతి, వారి పదవీ కాలం, అంతర్గతంగా విద్యా ప్రమాణాల అభివృద్ధికి అనుగుణమైన విధంగా వారు పాటుపడి వ్యవహరించే విధంగా చూడ వలసిన అవసరం, విద్యార్థులకు ప్రజాభిప్రాయాన్ని జాగృతం చేయగల అవకాశాలకు సంబంధించిన మార్పులు కూడా ఈ బిల్లుల వల్ల కలుగుతాయని మంత్రి చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల నియామకం ఇదివరలో వలె ఒక పేర్ల జాబితా నుంచి ఎన్నిక చేయడంగా గాక, ఛాన్సిలర్ ద్వారా జరుగుతుందని మంత్రి చెప్పారు. ఎన్నిక చేసే పద్ధతి ప్రమాదకరంగా ఉన్నదన్నారు. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల పదవీ కాలం ఇదివరలో వలె 5 సంవత్సరాలు కాక 3 సంవత్సరాలే ఉంటుందని, పదవీ కాలం పొడిగింపు కూడా మరొక మూడు సంవత్సరాలు మాత్రమే పొడిగింపుతుందనీ ఆయన వెల్లడించారు.

సెనేట్ల నిర్మాణం విషయంలో తీవ్రమైన మార్పులు చేసినట్లు మంత్రి చెప్పారు. పంచాయతీల నుంచి, స్థానిక సంస్థల నుంచి ప్రతినిధులను తీసుకునే పద్ధతికి స్వస్తి చెప్పారనీ, శాసన సభ్యులకు, పట్టభద్రులకు మాత్రమే ప్రాతినిధ్యం ఉండ గలదనీ ఆయన అన్నారు.

సెనేట్ల సమావేశాలు ఏర్పాట్లు చేసేందుకు, కార్యక్రమాల సంబంధ సంఘం ఏర్పాటుపుతుందని శ్రీ నరసింహారావు చెప్పారు. ఈ సంఘంలో నట్టరీత్యా విద్యా నిపుణుల పద్ధతిలో, సభ్యుల నియామకం జరగ గలదు.

ఉపాధ్యక్షులను విశ్వవిద్యాలయాల సెనెట్ ఎన్నుకొనవలసిన అవసరాన్ని గురించి, చర్చను ప్రారంభిస్తూ, శ్రీ డి. సుబ్రహ్మణ్యం (ఇండిపెండెంట్) నొక్కి చెప్పారు. చట్టాన్ని ప్రభుత్వం సవరించిన దాకా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ఎన్నిక సెనెట్ సభ్యులచే విజయ వంతంగా జరిగిన ప్రయోగమని ఆయన చెప్పారు. అలా కాకపోతే, ఉపాధ్యక్ష పదవికి అర్హులైన ముగ్గురి పేర్లను సెనెట్ తయారు చేసి, నియామకం కోసం ఛాన్సిలర్‌కు దాఖలు చేయటమే మార్గమన్నారు.

విశ్వ విద్యాలయాలతో సన్నిహిత సంబంధాలున్న వారినే ఉపాధ్యక్షులుగా నియమించాలని ఆయన కోరారు. అక్రమంగా ప్రవర్తించినట్లు, సరిగా వ్యవహరించనట్లు ఆరోపణలు వస్తే, ఉపాధ్యక్షుణ్ణి ప్రభుత్వం బర్తరఫ్ చేయటానికి వీలుగా బిల్లులో ఉన్న ఏర్పాటును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఏర్పాటు వల్ల విశ్వవిద్యాలయానికి మకుటం లేని మహారాజైన ఉపాధ్యక్షుని గౌరవ ప్రతిష్టలకు భంగం ఏర్పడుతుందన్నారు. విశ్వ విద్యాలయం సిండికేట్‌లో విద్యాశాఖ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం ఉండటం పట్ల ఆయన ఆమోదం తెలిపారు.

అతి ముఖ్యమైన ఈ బిల్లును మండలిలో ప్రవేశపెడించినందుకు మండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్. ఆనందం (కాం) ముఖ్య మంత్రికి అభినందనలు తెలిపారు. ఉపాధ్యక్షులను సెనెట్ ఎన్నుకొనటం వల్ల, రాజకీయమైన, చదికరమైన పెక్కు చిక్కులు ఏర్పడతాయని ఆయన చెప్పారు. సెనెట్ సభ్యులు అనేక రకాల వత్తిడులకు గురి అవుతారన్నారు. ఉపాధ్యక్షుని పదవీ కాలాన్ని మూడు సంవత్సరాలకు తగ్గించ వలదని, 5 సంవత్సరాలు ఉంచవలసినదని ఆయన కోరారు. అచిరకాలంలో విశ్వవిద్యాలయ విద్యను దేశంలో ఉత్పత్తి అవసరాలతో కలిపే అవసరం ఉన్నందున, వాణిజ్య, పరిశ్రమల దారులకు సెనెట్‌లో ప్రాతినిధ్యం ఇవ్వటం హర్షనీయమన్నారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని నియామకం విషయంలో జాబితా నుంచి ఎన్నుకునే పద్ధతే మంచిదని శ్రీ ఎస్. సోమయాజులు (ఎస్. డి) చెప్పారు. సెనెట్ సమావేశాల్లో తమ తరపున పాల్గొనేందుకు ఒక ప్రతినిధికి విద్యాశాఖ డైరెక్టర్ అధికార లివ్వటాన్ని ఆయన వ్యతిరేకించారు.

ఉపాధ్యక్షులను తీసివేసే విషయంలో పునర్విచారణకు అధికారం సెనెట్‌కు గాని, సిండికేట్‌కు గాని ఉండాలని ఆయన చెప్పారు.

ఉపాధ్యక్షుని నియామక పద్ధతి కన్నా, అర్హుడైన వ్యక్తి నియమించ బడటం ముఖ్యమని శ్రీ జి. సుధాకర్‌రావు (కాం) చెప్పారు. దేశంలో ఎందరో నిజమైన మేధావులున్నారని చెబుతూ, ఉపాధ్యక్షులుగా పరిపాలనా శక్తి మాత్రం గల వారిని నియమించే ధోరణిని గర్హించారు. విద్యా విషయాలు అర్థం చేసుకునే శక్తి లేక పరిపాలనా శక్తి గల వ్యక్తులూ, మంచి ఉపాధ్యక్షులు కాలేరన్నారు.

ఉపాధ్యక్షుని విషయంలో ఉండవలసిన ప్రమాణం, అర్హతలు, వయస్సు మొదలైనవి (వి) సరిగా నిర్వహించాలని ఆయన చెప్పారు. సెనెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు విద్యాశాఖ డైరెక్టర్ తన ప్రతినిధికి అధికారం లిచ్చేందుకు బిల్లులో కల్పించబడిన అవకాశాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.

సెనెట్‌లో విద్యాశాఖ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం ఇవ్వడాన్ని బట్టి అధికారులు జులుం వర్తన పనుతున్నదని ఆయన అన్నారు. సెనెట్‌లో విశ్వవిద్యాలయం సిబ్బందికి హెచ్చుగా ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

ఆహార నేరాల విచారణ

హైదరాబాద్, ఆగస్టు 4 : ఆహార నేరాల విషయం కోర్టులనుంచి తప్పించి డిప్యూటీ కలెక్టర్లకు ఇచ్చేదానికి ఆస్కారం ఏమైనా వుంటే పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ